# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం | 16 డిశంబరు 2023 | పేజీలు 13


## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే...



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆవరణంలో శుక్రవారం శ్రీవారి నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. మొదటగా శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి నూతన సంవ త్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్ర తినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు
## సేవలు మరువలేనివి..

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్
- పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల, నివాళులు



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు, ప్రాణత్యాగం గురించి కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లోపునరంకితం అవుదామని ఎస్పీ

మిగతా 2లో

## నలుగురు అంతర్రాష్ట్ర
## గంజాయి రవాణా ముఠా అరెస్ట్..

- రూ.80లక్షలు విలువ చేసే 492 కేజీల గంజాయి స్వాధీనం
- ఒక కంటైనర్, ఈచర్ సీజ్ - జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** గంజాయిని సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా నుండి రూ.80లక్షలు విలువ చేసే 49 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు ముఠా సభ్యులను, ఒక కంటైనర్, ఒక ఈచర్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం చిలమత్తూరు పోలీస్ స్టేషన్ లో హిందూపురం డి.ఎస్.పి కంజక్షన్ తో కలిసి ఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హిందూపురం డి.ఎస్.పి కంజక్షన్, రూరల్ సీఐ వేణుగోపాల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ హేమంత్ కుమార్, చిలమత్తూరు లేపాక్షి ఎస్ఐలు గంగాధర్, గోపి సిబ్బంది కి గంజాయి అక్రమ రవాణా సమాచారం రావడంతో శుక్రవారం ఉదయం మొరంపల్లి, క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ వైపు నుండి బెంగళూరు వైపుకు వస్తున్న కంటైనర్ వాహనం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యాన్ని డ్రైవర్ గవనించి తన కంటైనర్ వాహనాన్ని కొద్ది దూరంలో ఆపి అక్కడనుండి డ్రైవర్ మృత్యుంజయ పాటిల్, కూర్మి బీ గాహ గ్రామం, మాలి మండలం అర్వాల్ జిల్లా, బీహార్ రాష్ట్రం, మొహమ్మద్ ఆ పాక్, లాల్ వార గ్రామం, బిలారి తాలూకా మొరాదాబాద్



జిల్లా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టుకోవడం జరిగిందన్నారు. వారి నుండి సమాచారం రాబట్టిన పోలీసులు శోదా చేయగా ట్రాలీ ముందు భాగంలో ఇనుప రేకులతో ఒక అర ఏర్పాటు చేసి దాని లోపల 246ప్యాకెట్స్ గంజాయి బయటపడిందని దీంతో లారీ మొత్తాన్ని తనిఖీలు చేయగా 492 కేజీల గంజాయి బయటపడిందని ఎస్పీ వెల్లడించారు.

మిగతా 2లో

## ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేని ప్రతిపక్షాలు..

- గతంలో జన్మభూమి కమిటీల దోపిడీ..
- జనవరి నుంచి రూ.3వేలకు పింఛన్ పెంపు
- ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవండి
- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్యే అనంత



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేని ప్రతిపక్షాలు రాష్ట్రంలో ఉన్నాయని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నేతలకు కేవలం సీఎం కుర్చీ మీద ధ్యాస తప్పితే ప్రజలకు మంచి చేసే ఆలోచన లేదని చెప్పారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని రెండో రోడ్డులో ఉన్న 65వ సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులతో కలిసి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల బోర్డు, వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్నా ప్రజలకు చేసిన మంచి ఏదీ లేదన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వచ్చేదని, వైసీపీ వచ్చాక సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామన్నారు. కుల, మత,

మిగతా 2లో

## సుగ్గమ్మ దేవాలయానికి
## ఎమ్మెల్యే కాపు రూ.4.01లక్షలు విరాళం

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గత 15 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా, ప్రతి గ్రామంలోని దేవాలయాలకు, గ్రామ అభివృద్ధి కొరకు, కాపు కుటుంబం ఆదర్శమని చెప్పుకోవచ్చు. మండల పరిధిలోని హెచ్. సిద్దాపురం గ్రామంలో వెలసిన సుగ్గమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి నాలుగు లక్షల వెయ్యి రూపాయలు భారీ మొత్తంలో విరాల అందించడం విశేషం. ఎమ్మెల్యే పెద్ద మొత్తంలో ఆలయ నిర్మాణానికి విరాల అందించడంతో సిద్దాపురం గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు రాయదుర్గం ఎమ్మెల్యే కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తపరిచారు. ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టతో పాటు అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయలు అదనంగా ఎమ్మెల్యే ఇవ్వడంతో గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## అంగన్‌వాడీల ఆవేదన ఊరికే పోదు..

### – అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య

**గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద గత 4 రోజులుగా ఆంధ్రప్రదేశ్ అంగన్ వాడి వర్కర్స్ , హెల్పర్స్ నిర్వహిస్తున్న నిరవాధిక సమ్మెకు శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు సూచనలు మేరకు గార్లదిన్నె మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది. అనంతరం అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆచరణ సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారం చేపట్టిన తర్వాత వారికి రావలసిన కనీసం వేతనాలు ఇవ్వకుండా వారిని చిత్రహింసలకు గురి చేస్తుందని రేపు జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన వెంటనే అంగన్ వాడి ఉద్యోగస్తులకు రావలసినటువంటి న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు. అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇల్లు రామాంజనేయులు. మాజీ జెడ్పిటిసి గుర్రం ఆదినారాయణ. మాజీ జెడ్పిటిసి విశాలాక్షి.,మాజీ మండల కన్వీనర్ గోరకటి వెంకటేష్. తెలుగు యువత మండల అధ్యక్షుడు శ్రీనాథ్ నాయుడు. ఐ టిడిపి మండల అధ్యక్షులు మదమంచి శ్రీధర్. పార్లమెంట్ అధికార ప్రతినిధి బాబయ్య. క్లస్టర్ ఇంచార్జ్ ఆంజనేయులు. పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన అధ్యక్షులు తూర్పుంటి నరేష్.తెలుగుదేశం యువత కార్యదర్శి ఢాబా జగదీష్, గార్లదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి గుర్రం శీన. మండల ఎస్సీ సెల్ బూడిద కృష్ణ. రాము. కల్లూరు సుధాకర్ రెడ్డి. నల్లాని తాతయ్య, పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కార్మికుల సమ్మెపై నిర్బంధాన్ని ఆపాలి

రాయదుర్గం టౌన్ న్యూస్ : గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్నారనీ, సమ్మెను జిల్లా అధికారులు క్రూరంగా అణచివేసే చర్యలను తక్షణమే ఆపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్మికుల సమ్మె శుక్రవారం నాలుగో రోజు రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ స్థానిక వినాయక కూడా నుండి నల్ల దుస్తులు ధరించి ర్యాలీ చేపట్టి అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు మనోహరాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరుపై సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సంవత్సరం పరిష్కరించాల్సింది పోయి అందుకు విరుద్ధంగా పోలీసులు అధికారుల ద్వారా బెదిరింపులకు పాల్పడటం, అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం అత్యంత దారుణమని ఈ సంఘటనలను ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టడంపై అంగన్వాడి వర్కర్లతో కలిసి స్థానిక డిప్యూటీ తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మె నాలుగవ రోజు లో భాగంగా సిపిఐ , తన అనుబంధ ప్రజాసంఘాలైన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య, ఏఐవైఎఫ్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగార్జున, నాగరాజు బండారు శివ కోటేష్ కుళ్లాయప్ప హనుమంతు పార్వతి , రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ తాలూకా కార్యదర్శి ఆంజనేయులు లు అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ, రుద్రమ్మ, శోభ, ఉల్లిగమ్మ ,రాయదుర్గం మండలం అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.



## శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో వేలంపాట

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో పుణ్యక్షేత్రం శ్రీ పాల పాటి దీన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో (శ్రావణ మాసం) మినహాయించి, వివిధ పూజా హక్కులను పొందుటకు శుక్రవారం ఆలయ కమిటీ అధ్యక్షులు డీ.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహించారు. టెంకాయలు విక్రయంను గురోజన వాండ్లపల్లికి చెందిన గోవింద్ రూ. 2లక్షల70 వేలకు, పూలహారాలు, విడి పూలు విక్రయంను వెంకటరమణ రూ. 40 వేలుకు, పార్కింగ్ వసూలు రెడ్డెప్ప రూ. 27 వేలకు వేలం పాటలో దక్కించు కున్నారు. బొమ్మలు, దారాలుకి సరియైన పాట రాక పోవడంతో వాయిదావేశారు. కార్యక్రమంలో ఈవో రామాంజనేయులు, ఆలయ ఇన్స్పెక్టర్ నరసింహరాజు, ఉత్తన్న, అర్చకులు, పాలక కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

అనంతపురం రూరల్ న్యూస్ : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు , ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిలను పురస్కరించుకొని సమగ్ర శిక్ష కార్యాలయంలో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వరప్రసాద రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతికి వారిద్దరు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఫ్ ఏ ఓ హరిప్రియ, సూపరింటెంటెంట్ సునీల్ కుమార్, సీఎమ్ఓ గోపాల్, జి సి డి ఓ మహేశ్వరి, ఏఎస్ఓ గురుముని కృష్ణ, అసిస్టెంట్ ఏఎమ్ఓ చంద్రమోహన్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మంచి జరిగితే ఓర్వలేని ప్రతిపక్షాలు..

మొదటి పేజీ తరువాయి

రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా పాలన సాగుతోందని చెప్పారు. గతంలో రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు డ్వాక్రా మహిళలను మోసం చేశారని గుర్తు చేశారు. కానీ జగన్ ఇచ్చిన మాట ప్రకారం రుణాలను మాఫీ చేశారని తెలిపారు. తమ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. విద్య, వైద్యం పేదలకు చేరువ చేసిన ఘనత తమదని చెప్పారు. అనంతపురంలో సర్వజనా స్పత్రి విస్తరణ పనులు రూ.300 కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంను పటిష్టంగా అమలు చేస్తున్నామని, ఈనెల 18వ తేదీ నుంచి రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జనవరి నుంచి పింఛన్ మొత్తం రూ.3 వేలకు పెరుగుతుందని అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు కూడా అందజేయనున్నటట్లు తెలిపారు. సీఎం జగన్ నాయకత్వంలోని ప్రజాప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ మహమ్మద్



వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ వీరా రామకృష్ణారెడి, పార్టీ క్లస్టర్ కన్వీనర్ మధుసూదన్ గౌడ్, సాంస్కృతిక విభాగం జోనల్ అధ్యక్షుడు రిలాక్స్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్పొరేటర్లు టీవీ చంద్రమోహన్ రెడ్డి, రాజేశ్వరి, శ్రీనివాసులు, నాయకులు దాదాఖలందర్, రామచంద్ర, రవి, వెంకటస్వామి, అనిల్ గౌడ్, సచివాలయ కన్వీనర్లు షేక్షావలి, సురేష్ బాబు పాల్గొన్నారు.

## నలుగురు అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా అరెస్ట్..

మొదటి పేజీ తరువాయి

కంటైనర్ లారీ నెంబర్ యుపి.21.సిఎన్.6664 గల వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారి నుండి ఇందులో భాగస్వాములు అయినా వారి వివరాలను తెలుసుకున్న పోలీసులు మురుంపల్లి క్రాస్ సమీపంలో ఉన్న గంగోత్రి హోటల్ వద్ద ఉన్న గులాం జిలాని తహర్పూర్ గ్రామం బీ లారి తాలూకా, మోరాదాబాద్ జిల్లా, ఉత్తర ప్రదేశ్, మొహమ్మద్ మోసిన్, రూప్ పూర్ గ్రామం బిలారీ తాలూకా మోరాదాబాద్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వీరిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరి నుండి ఒక ఈ చర్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నలుగురు అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందని ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి తెలియజేశారు.

**అభినందించిన జిల్లా ఎస్పీ :** పెద్ద ఎత్తున గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ, కన్జక్షన్ హిందూపురం రూరల్ సిఐ కె వేణుగోపాల్, సిసిఎస్



ఇన్స్పెక్టర్ హేమంత్ కుమార్, చిలమత్తూరు, లేపాక్షి ఎస్సైలు వి గంగాధర్, గోపి, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ అభినందించారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, అక్రమ మద్యం అసాంఘిక కార్యకలాపాలను సాగించే ఎంతటి వారిని నా ఉపేక్షించమని వాటిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ హెచ్చరించారు.

## పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి..

మొదటి పేజీ తరువాయి

పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్. విజయ భాస్కర్ రెడ్డి, డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథచౌదరి, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్, ఆర్ఎస్ఐ రమేష్ నాయక్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, ఎస్బీ సి.సి ఆంజనేయ ప్రసాద్, పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికార్లు ఎస్ఎన్ శ్రీధర్, మోహన్ మండలంలో పాఠశాలలకు దగ్గరగా ఉన్నటు వంటి పి. గొల్ల హట్టి, హెుట్టెబెట్ట , కల్లురప్పం, కొత్తపాళ్యం అంగన్వాడీ సెంటర్లకు వెళ్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీల ద్వారా అంగన్వాడి విద్యార్థులను పాఠశాలకు తీసుకువచ్చి వారికి మెనూ ప్రకారం భోజనం ఏర్పాట్లు చేసున్నట్లు ఎంఈఓ తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె విరమణ చేసేంత వరకు ఈ కార్యక్రమం నిత్యం ఉంటుందన్నారు. ప్రభుత్వం నియమించిన అంగన్వాడీ కేంద్రం నిర్వహణ బాధ్యతలను వాలంటీర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు.



## మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

### – జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం కృషి ఎనలేనిదన్నారు. 1901 మార్చి 16న మద్రాసు జార్జి టౌన్ అణ్ణపిల్లై వీధిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు పొట్టి శ్రీరాములు జన్మించారన్నారు. వారి పూర్వీకులది ప్రస్తుత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పడమటిపాలెం గ్రామమని, ఇరవైఏళ్ల వరకు ఆయన విద్యాభ్యాసం మద్రాసులోనే జరిగిందన్నారు. స్వతంత్ర్యోద్యమంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని, ఆనాడు మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతం పట్ల ప్రదర్శిస్తున్న తీరును గమనించి మద్రాసు నగరంపై ఆంధ్రుల హక్కు ఉందని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ద్వారానే ఆంధ్ర జాతికి న్యాయం జరుగుతుందని భావించి 1952 అక్టోబర్ 19న తేదీన మద్రాసులో నిరాహార దీక్షకు పూనుకున్నారని తెలిపారు. చివరకు 1952 డిసెంబర్ 15 అర్ధరాత్రి పొట్టి శ్రీరాములు తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారని, వీరి జీవితం అందరికీ ఆదర్శం అని, ఆయన ప్రతి ఒక్కరికి చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ అన్నాదొర, డీఎస్ఓ శోభారాణి, ఏపీఎస్పీడిసిఎల్ ఏడి వివేకానంద స్వామి, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బెలుగుప్పలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**-ముఖ్య అతిథులుగా స్పందన నోడల్ ఆఫీసర్ సుధారాణి, ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా అధికారులు హాజరు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పందన నోడల్ ఆఫీసర్ సుధారాణి, ఆర్డీవో రాణి సుస్మిత, డిఎల్‌డిఒ శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, హాజరయ్యారు. అదేవిధంగా మండల అధికారులైన తహశీల్దార్ దాసరి ఓబులేష్ ఎంపీడీవో రామచంద్రయ్య, ఎంఈఓ మల్లారెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ గంగాధర్శెట్టి, వ్యవసాయ శాఖ ఏవో పృథ్వీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ హర్షవర్ధన్ రెడ్డి, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ శివ, ఆర్టీవో విశ్వనాథరెడ్డి, వైద్య శాఖ అధికారి కార్తీక్ రెడ్డి, పశువైద్యాధికారి శ్రీనివాసులు, ఏపిఎం ఆంజనేయులు, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ స్వాతి, తదితర మండల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ జగనన్న చెబుదాం స్పందన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని జిల్లా కేంద్రంలో కాకుండా ప్రతి మండల కేంద్రం నందు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆర్డీవో తెలిపారు. అందుకే ప్రజల వద్దకే తాము వచ్చి ఆ సమస్యలను ఇక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. జిల్లా అధికారుల నుండి మండల స్థాయి అధికారులు అందరూ ఈ సమావేశానికి హాజరయ్యారని తమ సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. ఎన్నో సంవత్సరాలనుండి పరిష్కారం కానీ సమస్యలు ఇప్పుడు మీ దగ్గరకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. తహశీల్దార్ దాసరి ఓబులేసు మాట్లాడుతూ శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు రెవిన్యూ 34, పంచాయతీ రాజ్ 16, హౌసింగ్ 7, పోలీస్ శాఖ సంబంధించినవి నాలుగు మొత్తంగా 79 అర్జీలు వచ్చాయని తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన సంకల్ప పౌండేషన్ సౌజన్యంతో, దాసరి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. శుక్రవారం మండల పరిధిలోని 15 గ్రామాల నుంచి 110 బాధితులు ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారు. జన సంకల్ప ఫౌండేషన్ వారు రెండు రోజుల పాటు కాంపైనింగ్ నిర్వహించి, మూడో రోజు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆప్తమాలజిస్ట్ సుస్మిత, నికిత, పోచమ్మ శిబిరానికి హాజరైన 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 13 మంది బాధితులు కంటి పొర చికిత్సకు ఎంపికయ్యారు. కంటి వైద్యానికి వచ్చిన వారిలో జన సంకల్ప ఫౌండేషన్ వారు పంపిణీ చేసిన కరపత్రాలు తెచ్చినవారు, జగనన్న సురక్ష లో ఎంపికైన వారు, ఏఎన్ఎం లు గుర్తించిన మరికొందరు ఉచిత కంటి పరీక్షల కోసం హాజరైనట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. కంటి లో శుక్లాలు ఉన్న వారిని గుర్తించి వారిని కడప జిల్లాలోని పుష్పగిరి ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ బాధితులకు ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ కు ఎంపికైన వారికి ఉచిత రవాణా వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు దాసరి ఆనంద్ బాబు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి అన్ని విధాల సహకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సర్దార్ వలి, వైద్య ఆరోగ్య సిబ్బంది ఎం పి హెచ్ ఈ ఓలు గురు ప్రసాద్, విజయ్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ శంకర్ కు ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాసరి ఆనంద్ బాబు ధన్యవాదములు తెలిపారు.

## ఆలయనిర్మాణానికి భూమి పూజ



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ కేంద్రంలోని దేవాంగ సమాజానికి శ్రీ చౌడేశ్వరి నూతన ఆలయాన్ని నిర్మాణం కొరకు మండల వైసీపీ నాయకులు రహంతుల్లా, సింగాడి మంజునాథ్, సోమశేఖర్, దేవాంగ కులస్తులు నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం వైసిపి మండల నాయకులు ప్రసంగిస్తూ మండల కేంద్రంలో దేవాంగ కులస్తులు పెద్ద సంఖ్యలో ఉన్నందువలన ఆలయ నిర్మాణం కొరకు చేయూతనందిస్తామని వారన్నారు.

## సమ్మె ఆపేదేలే!!

**-నాలుగో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం అమలు చేయాలని, లేదంటే సమ్మె ఆపేదే లేదని భీష్మించారు. సిపిఎం అనుబంధ సంస్థ సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, ప్రతినిధులు శ్వేత నాగు, జ్యోతి తదితరులు మాట్లాడుతూ ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు సమ్మె ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, జ్ఞానమూర్తి, అంగన్వాడి అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యురాళ్లు జ్యోతి, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, రంగమ్మ, తులసి బాయ్, చాముండేశ్వరి, సల్మా, నాగవేణి, సరస్వతి, అశ్వత్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గోవా మద్యం పట్టివేత

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో గుంతకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఎస్పి సెబ్ అనంతపురం వారి అదేశముల మేరకు అక్రమ మద్యంపై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో గుంతకల్ రైల్వే స్టేషన్ సమీపంలో నంద్యాలకు చెందిన షేక్ నూర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి రెండు బాక్సులు(24 ఫుల్ బాటిల్స్) గోవా మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ చేయడమైనది. దాడులలో జిఆర్‌పి, [illegible] గుంతకల్లు సిబ్బంది కూడా వజ్రకరూరు మండలం ఛాయాపురంకు చెందిన బోయ వెంకటలక్ష్మి అనే మహిళను బస్ డిపో వద్ద అదుపులోకి తీసుకొని ఆమె నుంచి 18 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైందని సెబ్ పిఎస్ ఇన్స్పెక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్య వైశ్యులవారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ జీవన శేఖర్, మద్దాల విశ్వనాథ్, ఆదిత్య, మెడికల్ పవన్, రంగా, మారుతి, కేదార్నాథ్ రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాలు ముట్టడి



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హక్కు సాధనపై అంగన్వాడి హెల్పర్లు గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మెను కొన సాగిస్తూ వచ్చారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో తహశీల్దార్ కార్యాలయా న్ని ముట్టడి చేసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మా సమస్యలు పరిష్కారం కాకపోతే ఎమ్మెల్యే తాడేపల్లిగూడెంలోని సీఎం ఆఫీసును ముట్టడి చేస్తామని వారు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆడపడుచులు న్యాయమైన కోరికలు తీర్చాలని వారు తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన రీ సర్వే వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ రాజకుమార్‌కు సమర్పించారు. ఇందులో సిపిఐ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ వ్రత మహోత్సవం సందర్భంగా సమీక్ష



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం నందు ఈ నెల 23, 24వ తేదిలలో జరుగు శ్రీ హనుమాన్ వ్రత మహోత్సవం సందర్భంగా శ్రీరామదూత నిలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గుడి ఈవో గురుప్రసాద్, ధర్మకర్త మండలి సభ్యులు సిఐ ఉమామహేశ్వర్ రెడ్డి, కసాపురం గ్రామ పెద్దలు, వివిధశాఖ సంబంధించిన అధికారులు పాల్గోన్నారు. సమావేశంలో హనుమన్ వ్రతం శోభాయాత్రకు అన్ని శాఖల సంబంధించిన వారు పూర్తి సహకారాలు అందిస్తామని తెలియపరిచారు.

## సభకు భారీగా తరలిరండి

**- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు**



**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి మాదిగ ఉప కులాల ఆశయ సాధన కోసం జనవరి 20వ తారీకు కడపలో జరగబోయే సభకు భారీగా తరలిరావాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబ్లేస్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మాదిగలను అగ్రకులాల వారు ప్రజాప్రతినిధులు ఈ మధ్యకాలంలో అని చూస్తున్నారు. అలాంటప్పుడు మనమందరం ఐక్యంగా ఉంది కలిసి పోరాడడానికే కడపలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణ రాజా ఆధ్వర్యంలో ఈ సభ జరుగుతున్నది ప్రతి ఒక్కరూ భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

**-ఘన నివాళులర్పించిన డా పత్తి హిమబిందు**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని అజంతా సర్కిల్ నందు ఎవిఓపిపిఏ గుంతకల్లు ఆధ్వర్యంలో అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి, తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఉండాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు మరియు రాజేంద్రనగర్ లోని అనురాగ వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు బ్రెడ్లు మరియు పండ్లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవోపాధ్యక్షులు చెన్నకేశవులు, కార్యదర్శి ధారా రాము, కోశాధికారి కే రఘు, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కృపాకర్, వైశ్య ప్రముఖులు అమర్నాథ్, రాకేష్, సురేష్, వెంకటసుబ్బయ్య, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరుకు ప్రశంస

## – నగదు రివార్డు అందజేసిన జిల్లా ఎస్పీ

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : సమీపంలోని దేవరకొండపై నుండీ కిందపడి ఆత్మహత్యకు యత్నించి గాయాలపాలైన వ్యక్తిని కాపాడిన పోలీసులను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సన్మానం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్ కు పిలిపించి అభినందించడమే కాకుండా నగదు రివార్డు, మెమొంటోలు అందజేశారు. అనంతపురం రూరల్ మండలం కందకూరుకు చెందిన రమేష్



బాబు కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది నిన్న దేవరకొండపై నుంచీ కిందకు పడి తీవ్రంగా గాయపడ్డాడు. బుక్కరాయసముద్రం బ్లూకోల్ట్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, హోంగార్డు వీర నారప్పలు వెళ్లి కొండ పైభాగంలోని ముళ్ల పొదళ్లలో గాయాలతో పడిన రమేష్ బాబును భుజాలపై కిందకు మోసుకొచ్చారు. అంబులెన్స్‌లో ఎక్కించి ఆసుపత్రిలో చేర్పించి రమేష్ బాబును ప్రాణాలు కాపాడటాన్ని ఎస్పీ గుర్తించి ఇద్దరికీ సన్మానం చేశారు.

# వరుస విజయలతో అదరగొడుతున్న తాడిపత్రి అమ్మాయిలు

తాడిపత్రి మేజర్ న్యూస్ : ఆర్.డి.టి సంస్థ నిర్వహిస్తున్న అనంతపూర్ ప్రీమియర్ లీగ్ లో వరుస విజయలతో తాడిపత్రి అమ్మాయిలు అదరగొడుతున్నారు. శుక్రవారం ఆత్మకూరు జట్టుపై వికెట్ నష్టపోకుండా తాడిపత్రి బాలికల జట్టు వరుసగా రెండో విజయం సాధించింది. అనంతపురం జిల్లా ఆత్మకూరు కళాశా



ల మైదానంలో జరిగిన ఈ పోటీలో ఆత్మకూరు జట్టు టాస్ గెలిచి జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. తాడిపత్రి జట్టు బౌలర్లు సమిష్టిగా రాణించి 70 పరుగులకే అలౌట్ చేశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించి వికెట్ నష్ట పోకుండా 7 ఓవర్ల లోనే ఛేదించింది. ఆర్డీటి కోచ్ భార్గవ్ , సీనియర్ క్రీడాకారులు శ్రీ వాణి హై స్కూల్ పిఈటి అబ్రహం ,పిల్లల తల్లిదండ్రులు జట్టు వెన్నంటే ఉండి ప్రోత్సహించారు .కాగా ఆదివారం తాడిపత్రి కళాశాల మైదానంలో బుక్క రాయ సముద్రం జట్టు తో తాడిపత్రి జట్టు తలపడునున్నది. విజయం సాధించినందుకు , రామాంజనేయులు సీనియర్ కోచ్ సాదిక్ వలి హర్షం వ్యక్తం చేశారు.

# 23న ఉత్తర ద్వార దర్శనం

## – సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరా రెడ్డి చేతుల మీదుగా ప్లెక్సీ ఆవిష్కరణ

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని కొత్త పాళ్యం గ్రామంలో వెలసిన శ్రీదేవి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణం లో ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం మాజీ మంత్రివర్యులు సీడబ్ల్యూసీ సభ్యులు నీలాకంటపురం రఘువీరారెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ చైర్మన్



గోవిందరాజు ప్లెక్సీని ఆవిష్కరణ చేయించి కరపత్రాలు విడుదల చేయించారు.ఉత్సవంలో స్వామి, అమ్మవారి మూలవిరాట్, ఉత్సవ దేవతలకు ప్రత్యేక అలంకరణ, మహా మంగళరాతి, అభిషేకం తదితర పూజ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యాకులు పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకోవాలని ఆలయం కమిటీ బృందం కోరారు.

## సూర్య కథనానికి స్పందన

# రోడ్డు ఆక్రమణ దారులపై చర్యలు

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఎట్టకేలకు ఏ.ఎం.సి పాలక వర్గం సప్తగిరి సర్కిల్ లో రోడ్డు ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోనున్నారు. అక్టోబర్ 18 సూర్య పత్రికలో పేదల ఆక్రమణలు కూల్చి ...పెద్దలకు గద్దలకు జై అనే కథనానికి స్పందించి పాలక వర్గం రోడ్డు ఆక్రమణ చేసిన భవనాన్ని కూల్చివేత ఉపక్రమించారు. ఇందుకోసం శుక్రవారం డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి ,కార్పొరేటర్ ఆభూ సాలెహ తో కలిసి అక్రమ చేసిన స్థలాన్ని పరిశీలించి భవన యజమానులతో మాట్లాడి సమస్య ను పరిష్కరించి, వెంటనే రోడ్డు పై నిర్మాణాలను తొలగించాలని సూచించారు. అందుకు భవన యజమానులు సానుకూలం గా స్పందించినట్లు డిప్యూటీ మేయర్ కోగటం, కార్పొరేటర్ ఆభూ సాలెహ తెలిపారు.



పేదల ఆక్రమణలు కూల్చి....
పెద్దలకు గద్దలు జై!



# లోక రక్షకుడు ఏసుప్రభు

## – రాచానుపల్లి చర్చి ప్రీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: యేసుప్రభు లోక రక్షకుడు పాప వియోచన కొరకు దేవుడు మనిషిగా జన్మించారని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోనీ యేసు కృపా మందిరంలో శుక్రవారం జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డి వారి నాగరాజు ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఫాస్టర్ నవీన్ కుమార్ ప్రార్థనతో ప్రారంభించగా పాస్టర్ లీనా డెబోరో ఆరాధన చేశారు. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగీకులుగా డా. కె.వి. రఘునాథ్ డానియేల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కాపు రామచంద్రారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేవిశ్వేశ్వర్ రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కో గటం విజయభాస్కర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ ఉమా, ఎల్ ఎం మోహన్ రెడ్డి, నదీమ్, పైలా నరసింహయ్య, ఎర్రిస్వామి రెడ్డి, పామిడి వీరాంజనేయులు,జనార్దన్ రెడ్డి, ధనుంజయ యాదవ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు ప్రభువు లోక రక్షకుడు లోకంలో చేయు పాప వియోచన కొరకు దేవుడు మనిషిగా జన్మించి మానవులు చేయు పాపాలను భరిస్తూ మానవజా తికి రక్షణగా ఉండి నిత్య జీవనం కలుగజేయడం జరుగుతుంద న్నారు. ప్రతి సంవత్సరము క్రిస్మస్ కు రెండు వారాల ముందు క్రైస్తవలు ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నెహెమ్యా రెడ్డి వారి నాగరాజు ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషమన్నారు. ఈ ప్రీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా దాదాపుగా 200 మంది పాస్టర్స్ కు , నిత్యఅవసర సరుకులతో పాటు దుస్తులు, 200 మంది పాస్టరమ్మ లకు పట్టు చీరలు, అదేవిధంగా 200 పేద కుటుంబాలకు దుస్తులు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా పేద ప్రజలకు, దైవ సేవకులకు, చర్చిల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘము ముందుకు పోతూ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. అనంతరం అసోసియేషన్ తరపున 200 మంది పాస్టర్స్ కు ఒక్కొక్కరికి రూ. 2 వేలు నగదును అందజేసి అతిథులను సన్మానించి, కేక్ కట్ చేసి పేద ప్రజలకు, పాస్టర్స్ కు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బందెల రాజ్, రెవ కె. పరిశుద్ధ రావు, రెవ. బెన్ హర్ బాబు,పీటీసీ సునీల్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు. పాస్టర్. పి. మార్క్ , కార్యదర్శి పాస్టర్.జి.ఆర్.ఆనంద్, జాయింట్ కార్యదర్శి రెవ.వి. మనష్షే ,ట్రెజరర్. పాస్టర్ .కె. జీవన్ బాబు, సభ్యులు పాస్టర్. యం .రూఫస్ కుమార్ , పాస్టర్. శాంతవర్ధన్, పాస్టర్. జాషువా జహంగీర్, పాస్టర్. సుధాకర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మరింత ఉత్తమ బోధనను ఉపాధ్యాయులు అందించాలి : డీఈవో

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మరింత ఉత్తమ బోధనలను ఉపాధ్యాయులు అందించాలని డీఈఓ మీనాక్షి దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు ఆకస్మికంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి, ప్రత్యేక తరగతుల యొక్క బోధన ఉత్తమ బోధనగా ఉండేటట్లు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కావడానికి అవకాశం ఇవ్వరాదని తెలిపారు. బోధనలో ఏవేని పొరపాటు జరిగినయెడల, అదేవిధంగా పరీక్ష ఫలితాలలో తక్కువ వచ్చిన యెడల చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఉపాధ్యాయులు సేవా భావంతో బాధ్యతతో బోధన చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడుతూ ఇటువంటి ప్రత్యేక శిక్షణ తరగతులు



మీకు ఎంతగానో ఉపయోగపడతాయని, అందరూ చక్కటి చదువులు అభ్యసించి మంచి ఫలితాన్ని సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శైలజ,హిందీ పండిట్ వేణుగోపాలచార్యులు, ఉపాధ్యాయులు ప్రసాద్, రామకృష్ణ ,ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర, క్రాఫ్ట్ టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై విచారణ పారదర్శకంగా చేపడుతున్నాం : డిఆర్ఓ

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల నుండి అందిన ఫిర్యాదులపై విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపడుతున్నామని జిల్లా రెవన్యూ అధికారి కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తశీల్దార్ మైనుద్దిన్, తెలుగుదేశం, కాంగ్రెస్, బిజెపి, జనసేన పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి నిబంధనల మేరకు క్లెయిమ్స్ పరిష్కరించడం జరుగుతుందన్నారు. 26 డిసెంబర్ 2022 నుండి 9 డిసెంబర్ 2023 వరకు ఫామ్-6కు సంబంధించి మొత్తం దరఖాస్తులు 90,081రాగా ఇందులో 920 క్లెయిమ్స్ ఆమోదించగా 8,608 క్లెయిమ్స్ రిజెక్ట్ చేయడం జరిగిందని, 9930 క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయని, ఫిర్యాదులపై విచారణ చేయడం జరుగుతుందని, వాటిని పరిశీలన చేసి త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఫామ్-7కు సంబంధించి 60,874 క్లెయిమ్స్ రాగా 1447 క్లెయిమ్స్ ఆమోదించగా, 11,553



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన డిఆర్ఓ కొండయ్య

క్లెయిమ్స్ తిరస్కరించడం జరిగిందని, పెండింగ్ ఉన్న 8213 క్లెయిమ్స్ ను పరిశీలన చేయడం జరుగుతోందన్నారు. ఫామ్-8కు సంబంధించి 60,450 క్లెయిమ్స్ రాగా, 486 క్లెయిమ్స్ ఆమోదించగా, 2,695 క్లెయిమ్స్ తిరస్కరించడం జరిగిందని, పెండింగ్ ఉన్న 2,581 క్లెయిమ్స్ ను పరిశీలన చేయడం జరుగుతోందన్నారు. డబుల్ ఎంట్రీలు 761 కాగా 123 పరిష్కరించినట్లు తెలిపారు. డిసెంబర్ 9వ తేదీలోపు వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాల ఫిర్యాదులను 26వ తేదీలోపు విచారణ చేసి, పరిష్కరించి జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫిర్యాదులపై విచారణ చేసి పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరును తొలగించకుండా చూస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 01.01.2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఈ విషయమై రాజకీయ పార్టీల నాయకులు కూడా యువకులకు తెలియజేయాలన్నారు. ఈవీఎంలు ఏ విధంగా ఉపయోగించాలి, ఓటింగ్ విధానంపై అవగాహన చేపడుతున్నామన్నారు. ఫిర్యాదుల పరిష్కారం పారదర్శకంగా జరుగుతోందని, తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సహకారం అందించాలన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం : డిఆర్ఓ



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిఆర్ఓ కొండయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో ఉద్యోగుల నుండి పలు వినతి పత్రాలను డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ నేడు వివిధ సమస్యలతో కూడిన ప్రభుత్వ ఉద్యోగుల వినతులను స్వీకరించిన తర్వాత వాటిని పరిశీలించి ప్రభుత్వ నిబంధన మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కొండయ్య తెలిపారు. వివిధ సమస్యలపై ఉద్యోగులు డిఆర్ఓకు వినతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే..



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి కార్యాలయం నందు శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర బీసీ విభాగ కమిటీ ఉపాధ్యక్షులుగా హరిప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగ కమిటీ ఉపాధ్యక్షులుగా కదిరి పట్టణానికి చెందిన డాక్టర్ బత్తల హరిప్రసాద్ ను నియమి స్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. డాక్టర్ బత్తల హరిప్రసాద్ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం , కదిరి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఆయనను రాష్ట్ర పార్టీ బీసీ విభాగ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడు తూ తన నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి , రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆసుపత్రికి వీల్ చైర్స్ వితరణ..



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : నగరం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల సహాయార్థం స్టాఫ్ నర్స్ బీ ఎస్ మహాబున్ని తన సోదరుడు బీ ఎస్ మహబూబ్ బాషా జ్ఞాపకార్థం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు కు వాటిని అందించారు. వాటిలో ఒకటి క్యాజువాలిటీ, గైనిక్ వార్డుకు వినియోగి స్తామన్నారు. ప్రజల భాగస్వామ్యం, సిబ్బంది సహకారం ఎంతో గర్వకారణం అని ఆయన వెల్లడించారు. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మజ, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజు, డాక్టర్ హేమలత పాల్గొన్నారు.

## చిన్నారిపై అత్యాచారం చేసిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష

**-రూ. 5 వేల జరిమాన.. రూ. 3 లక్షల పరిహారం చెల్లించాలని**

**అనంతపురం స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు**

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : 25 /3/2020వ తేదీన గుమ్మగట్ట మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఆరు సంవత్సరాల చిన్నారిపై గాజుల ప్రభాకర్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై గుమ్మఘట్ట పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. అప్పటి కళ్యాణదుర్గం డీఎస్పీ ఎం వెంకటరమణ దర్యాప్తు చేపట్టి సాక్షులను విచారించారు. ఆ తర్వాత ఛార్జిషీటు అనంతపురం పోక్సోకోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో అనంతపురం స్పెషల్ ఫోక్సో కోర్టు వారు అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరిపారు. గాజుల ప్రభాకర్ నేరం చేసినట్టు నిరూపితం కావడంతో అనంతపురం స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి శ్రీమతి రాజ్యలక్ష్మి గారు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అంతేకాకుండా రూ. 5 వేల జరిమాన... రూ. 3 లక్షల పరిహారం కూడా చెల్లించాలని వెల్లడించారు. అప్పటి కళ్యాణదుర్గం డీఎస్పీ ఎం.వెంకటరమణ, స్పెషల్ పిపి విద్యాపతి, మరియు కీలక కేసులో నిందితుడికి సరైన శిక్ష పడేలా కోర్టుకు వెళ్లి సాక్షులను ప్రవేశ పెట్టడం, తదితర ప్రాపర్ గా మానిటరింగ్ చేసిన ప్రస్తుత కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సి.ఐ యుగంధర్, గుమ్మఘట్ట ఎస్సై సునిత, కోర్టు కానిస్టేబుల్ నాగార్జునలను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

# ప్రభుత్వ ఉద్యోగులను హింసిస్తున్న వైకాపా ప్రభుత్వం

**- టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి**



**అగళి మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులను వైకాపా ప్రభుత్వం తీవ్రంగా హింసిస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పే స్వామి ఆరోపించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు 3వ రోజు జరిగిన అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ సమ్మెకు గుండు మల తిప్పేస్వామి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా అయన అంగన్వా డీ సమస్యల ను అంగన్వాడీ కార్యకర్తలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి,గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించక పోవడం చాలా బాధాకర మన్నారు. అలాగే నిరంతరం నిత్యవసర సరుకులు ధరలు డీజిల్,పెట్రోల్, గ్యాస్, ధరలు పెరుగుతూ ఉన్నాయేగాని వారికి వేతనాలు మాత్రం పెంచలేదని అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు,హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం చాలా కష్టంగా ఉందన్నారు. అంతేకాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధిం చిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతు న్నారన్నారు. తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీని నెరవేర్చక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 2022లో నే సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు చేయాలని తీర్పునిచ్చిందని కానీ మన రాష్ట్రంలో అంగన్వాడీలకి గ్రాట్యుటీ అమలు చేయక పోవడం దారుణమ న్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని తెలుగుదేశం ప్రభుత్వం లో చంద్రబాబు పెంచిన జీతాలే ఇస్తున్నారని ఈ దద్దమ్మ ప్రభుత్వం ఒక రాగి గింజంతా కూడా వేతనాలు పెంచలేదన్నారు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి బేరిజు వేసుకొని మంచి పరిపాలన దీక్షున్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్,కన్వీనర్ కుమార్ స్వామి,సత్యసాయి ఎస్ సి సెల్ అధ్యక్షులు మంజునాథ్,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి జయన్న, విశ్రాంత ఉద్యోగి కల్లప్ప,కోడిపల్లి సర్పంచ్ నరసింహామూర్తి సర్వేయర్ హనుమంతరాయప్ప, అంగన్వాడి సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**- అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం**



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కదిరి- రాయచోటి ప్రధాన రహదారిపై చిన్న మిట్ట జగనన్న కాలనీ సమీ పాన శుక్రవారం చిన్న మిట్ట శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణం కొరకు భూమి పూజ, మండల పూజ కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా శాసనస భ్యులు డాక్టర్ పి వి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట ఆల య నిర్మాణం కొరకు భూమి పూజ కార్య క్రమం నిర్వహించారు. అనంతరం అక్కడే జరుగుతున్నటువంటి మండల పూజ కార్యక్ర మంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అయ్యప్ప సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపకులు గురుస్వామి నరసింహ గౌడ్, వెలిచలమల రఘునాథ్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా మొదట ఉదయం కలశ స్థాపన, అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తుల కొరకు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనం తరం సాయంత్రం అయ్యప్ప స్వామిని చిన్నమిట్ట నుండి గాండ్లపెంట వరకు ఊరే గింపు కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, దుశ్శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, మండల కన్వీనర్ గజ్జల రవీం ద్రారెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ,మాజీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, స్థానిక ప్రజాప్రతి నిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ..

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగ తి విద్యార్థులకు చదువుతున్న 120 మంది విద్యార్థులకు శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి డాక్టర్ సి ఎస్ ఇస్మా యిల్ రూ. 15వేల రూపాయలు విలువ గల యుటి ఎఫ్ సంఘం వారు తయారు చేసిన మా దిరి ప్రశ్న పత్రాల పుస్త కాలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశి స్తూ రోటరీ గ్రూప్ ఆఫ్ ఫార్మేషన్ రాష్ట్ర అధ్య క్షులు కిషోర్ కుమార్ రెడ్డి విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వి నియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాం క్షించారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు , జిల్లా కార్యదర్శులు చెన్నూరు తాహిర్‌వలి, వైవి సుబ్బారెడ్డి లు మాట్లా డుతూ గత 25 సంవ త్సరాలుగా ఈ మాదిరి ప్రశ్న పత్రాలు యుటి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం అనుభవం గల ఉపాధ్యాయ చేత తయారు చేయిస్తూ విద్యార్థులకు అందు బాటులోకి తీసుకు వచ్చింది. గత ఆరు సంవత్సరాలుగా రోటరీ క్లబ్ వారు నిరుపేద విద్యార్థులకు అందించడం అభినందనీయం అని విద్యార్థులకు ఈ పుస్తకం ఒక కరదీపికగా ఉపయోగపడుతుందన్నారు. గత సంవత్స రం ఈ ప్రశ్న పత్రాల పుస్తకాల నుండి దాదాపు 8 శాతం ప్రశ్నలు వచ్చినట్లు వారు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్, అలీ రోటరీ క్లబ్ సభ్యులు కర్ణాటక బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, జయరాం గంగాధర్, ఆజాం భాష, మల్లి కార్జున, మహబూ బ్బాషా పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించి గాయాలపాలైన వ్యక్తిని కాపాడిన పోలీసులకు జిల్లా ఎస్పీ సన్మానం

**- ఇద్దర్నీ అభినందించి నగదు రివార్డు , మెమొంటోలు అందజేత**

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : బుక్కరాయ సముద్రం సమీపంలోని దేవరకొండపై నుండీ కిందపడి ఆత్మహత్యకు యత్నించి గాయాలపాలైన వ్యక్తిని కాపాడిన పోలీసులను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సన్మానం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్ కు పిలిపించి అభినందించడమే కాకుండా నగదు రివార్డు, మెమొంటోలు అందజేశారు. వివరాలు... అనంతపురం రూరల్ మండలం కందకూరుకు చెందిన రమేష్ బాబు కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది నిన్న దేవరకొండపై నుంచీ కిందకు పడి తీవ్రంగా గాయపడ్డాడు. బుక్కరాయసముద్రం బ్లూకోల్ట్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, హెూంగార్డు వీర నారప్పలు వెళ్లి కొండ పైభాగంలోని ముళ్ల పొదళ్లలో గాయాలతో పడిన రమేష్ బాబును భుజాలపై కిందకు మోసుకొచ్చారు. వెంటనే అంబులెన్స్ లో ఎక్కించి ఆసుపత్రిలో చేర్పించి రమేష్ బాబును ప్రాణాలు కాపాడటాన్ని జిల్లా ఎస్పీ గుర్తించి ఇద్దరికీ సన్మానం చేశారు.



# ప్రాథమిక కేంద్రంను సందర్శించిన జిల్లా టాస్క్ ఫోర్స్ టీం



**రొద్దం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయం నుండి టాస్క్ ఫోర్స్ టీం వారైనా డిపిఎంఓ డాక్టర్ కె కులాయప్ప నాయక్, డిపిఓ నాగరాజు, స్టాటిస్టికల్ ఆఫీసర్ కళాధర్, డేటా మేనేజర్ సుబ్బారావు, డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ లు శుక్రవారం రొద్దం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. డిడిఓ డాక్టర్ సిఎస్ సోమశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అడల్‌సెన్స్ బాలికల శాతము పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు 20 మంది గర్భవతులకు హెచ్‌బి శాతం, మంది గర్భవతులకు ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు నమోదు చేసినవి సరిచేయడం జరిగింది. స్కూలుకు పోనీ 10 మంది అడల్‌సెన్స్ బాలికల శాతం పరిశీలించడం, జీరో టు ఫైవ్ ఇయర్స్ చిల్డ్రన్స్ కు వ్యాధి నిరోధక టీకాల వెరిఫికేషన్ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్, పి హెచ్ ఎన్ లక్ష్మీనరసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు పి బేబీ రాణి, గిరినాథరావు, ఆరోగ్య మగసహాయకులు శ్రీనివాసులు, హెచ్ పి బార్ సిహెచ్ఓ ఐశ్వర్య, ఏఎన్ఎం శాఖ, ఆశా కార్యకర్తలు, లక్ష్మీదేవి, మాధవి లు పాల్గొనడం జరిగినది.

# అభివృద్ధికి కేరాఫ్ చంద్రన్న

**-'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'లో బికె పార్థ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి ప్రాంతాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అభివృద్ధికి కేరాఫ్ చంద్రన్న అంటూ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బి.కె పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నేలత నగర్ ద్వారకామయి నగర్ బాలాజీ నగర్ సప్తగిరి కాలనీ దుర్గా నగర్ వివేకానంద నగర్ కాలనీలలో కలియ తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గడపగడపకు వెళుతూ ప్రజలకు టిడిపి గ్యారెంటీ పై వివరిస్తూ ముందుకు సాగారు. ఒక అవకాశం అంటూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటూ ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా కాలయాపనకి వైయస్సార్ పార్టీ పరిమితమైందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమే మన అందరి బాధ్యత అని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దుర్భరమైన జీవన విధానాలను సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వీటన్నిటికీ ముగింపు పలుకుతూ తమ ప్రభుత్వాన్ని తమ పార్టీని తీసుకురావడమే తమ ముందున్న లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్ధ లింగప్ప, వడ్డ సూరి, రామకృష్ణ, శివప్ప, బోరుగోపాల్, శ్రీనివాస్ యాదవ్, క్రిష్టప్ప, ప్రభాకర్, గోపాల్ యాదవ్, శివప్ప, అశ్వర్థ నారాయణ, అమర్నాథ్ యాదవ్, మురళి, సోమశేఖర్, జనార్ధన్, లక్ష్మన్న, హరి కృష్ణ యాదవ్, నీరు గంటి చంద్ర, ఉప్పర బాబయ్య, నాయకురాలు కమలమ్మ, నాగమణి, రత్నమ్మ, అనసూయమ్మ, జనసేన నాయకులు, జెబి ఉల్లా, శిరీష, నాగరాజు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రం అన్ని రంగాలలో అత్యంత వేగంగా అభివృద్ధి సాధించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పలువురు వైకాపా నాయకులు అన్నారు. మండల పరిధిలోని వానవోలులో వై ఏపీ నీడ్స్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత జెండా ఆవిష్కరణ అనంతరం గడపగడపకు తిరుగుతు జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వివరించడం జరిగింది. రాష్ట్రంలో సుమారు లక్షలాది కోట్ల రూపాయల వ్యయాన్ని వెచ్చించి అవినీతి రహితంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేశామని సచివాలయ వాలంటీర్ల ద్వారా ఘనత సాధించడం జరిగిందని రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన విషయాన్ని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, సింగల్‌విండో ప్రసిడెంట్ రాజేంద్రప్రసాద్, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు, ఎంపిటిసి హరినాథ్, సచివాలయ కన్వీనర్లు రాఘవేంద్ర, రంగారెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జున, గోపాలు, రెడ్డి, భాస్కర్ రెడ్డి, దీపక్ రెడ్డి, మూర్తి, నందు, మోహన్‌రెడ్డి, గంగాధర, శంకరప్ప, రమణానాయక్, వెంకటేశ్ నాయక్, నాయక్, కృష్ణానాయక్‌తో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27 ఆఫ్ 23ని వెంటనే రద్దు చేయాలని ధర్మవరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణములో 3వ రోజు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు డిష్ రాజు, తుంపర్తు పరమేష్, చంద్ర, అరవింద్ రెడ్డి నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొని, మద్దతు పలికారు. ఈ చట్టం గూర్చి ప్రజల్లోకి పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు. దీక్షలో న్యాయవాదులు రంగరాజు బట్ట,మహబూబ్ జాన్, బాబా ఫక్రుద్దీన్, వెంకటరామిరెడ్డి, మోహన్‌ఉన్నారని వారు తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు కలుపుతూనే ఉంటామని న్యాయవాదులు తెలిపారు. సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## భవనంపై నుంచి పడి

# కార్మికుడి మృతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పాలసముద్రం వద్ద గల నాసిన్ అకాడమీలో భవన కార్మికుడిగా పనిచేస్తున్న వ్యక్తి పనులు చేస్తూ భవనం పై నుండి పడి మృతి చెందినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. ఆలంగిర్ షేఖ్(26) అను ఇతను వెస్ట్ బెంగాల్ రాష్ట్రము, ముషీరాబాద్ జిల్లా, మస్జిద్ పర పోస్ట్, పటిక బరి గ్రామానికి చెందిన వాడని, సుమారు 5 నెలలు నుండి పాలసముద్రం వద్ద ఉన్న నాసిన్ అకాడమీ నందు సివిల్ లేబరు గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందడం జరిగిందన్నారు. రఫిక్ షేక్ తండ్రి జూల్లు షేఖ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘన నివాళులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికే పార్థసారథి కుమారుడు సాయి కళ్యాణ్, శశిభూషన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రవి శంకర్, కన్నా స్వామి, హుజూర్, పూలగుర్ల శ్రీనివాసులు, గాయత్రి, చంద్రకాంతమ్మ, షౌకత్, జావిద్, నారాయణ నాయక్, అత్తరు ఖాదీర్, వెంకటేష్, అంద్రూస్ శంకర్, చంద్రమౌళి (నాని), మహామ్మద్, షిప్ ఫారం చంద్ర, సీనా, బెల్లం శివ శంకర్, శరత్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాటూరి శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్, రైతు విభాగ అధ్యక్షుడు పాటూరి శంకర్‌రెడ్డి 45వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఆయన తోటలో ఘనంగా ఈ వేడుకలను నిర్వహిం చడం జరిగింది. 45వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నారాయణ వేడుకల్లో పాల్గొని ఆయన చేత కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ఆయనను, ఎమ్మెల్యేను కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సరోజా నాగేనాయక్, ఎంపిపి ప్రమీలమూర్తి, జడ్పిటిసి కో ఆప్షన్ మెంబర్ దా బాష, సింగల్ విండో ప్రసిడెంట్ శంకర్‌రెడ్డి, సర్పంచులు రామాంజినేయులు, చిన్న గంగప్ప, శివానంద, సుధాకర్‌రావు, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నూరుల్లా, గంగంపల్లి నాగభూషన్ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, బుల్లెట్ బాబు, నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, గోవిందురెడ్డి, రంగారెడ్డి, నబిరసూల్, పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## వంద యూనిట్లు సబ్సిడీ కరెంటు ఇవ్వండి

**- రాష్ట్ర వస్త్రాకుల సంఘం నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మధ్యతరగతి కుటుంబాలకు 100 యూనిట్ల విద్యుత్తు సబ్సిడీ ఇవ్వాలని కోరుతూ విద్యుత్ శాఖ సీఎం డి అధికారి సంతోష్ రావుకు రాయలసీమ వస్త్ర కుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస నాయుడు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కరెంటు సబ్సిడీని అందజేస్తుందని కానీ ఈ సబ్సిడీ స్లాబును మంజూరు చేయకపోవడం వలన గత నాలుగు సంవత్సరాల నుండి రాయలసీమ జిల్లాలోని ఉన్న పట్రా కులస్తులు నూరు యూనిట్ల ఉచిత కరెంటు బిల్లును కోల్పోతూ ఉండడం బాధాకరమని తెలిపారు. ఖచ్చితమైన పరిష్కార మార్గంగా రాయలసీమలోని ఐదు జిల్లాల ఎలక్ట్రికల్ సిటీ బోర్డ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ రావుకు కలిసి బాధను చెప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఎలక్ట్రిసిటీ బిల్లు సబ్సిడీ విధానాలను గూర్చి సర్కులేషన్ కూడా పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కున పూరి రాజా, కొండ నారాయణ, పట్రానాయుల్లు పాల్గొన్నారు.

## గర్భిణీకి ఆర్థిక సహాయం అందజేత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సత్యసాయి నగర్ కు చెందిన వికలాంగ గర్భిణీ స్త్రీ వేదరాలు కావడంతో రెండవసారి గర్భం దాల్చింది. స్కానింగ్ చేయుటకు డబ్బులు లేకపోవడంతో, సమాచారాన్ని అందుకున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తలారి మూర్తి,డైరెక్టర్లు కలిసి ఎల్సికే పురం అర్బన్ హెల్త్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ చంద్రిక ఆధ్వర్యంలో వారికి 3 వేల రూపాయల సహాయాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రిక మాట్లాడుతూ ప్రస్తుతం దివ్యాంగురాలు అయిన పుల్లమ్మ రెండవ గర్భం దాల్చి హైరిస్కులో ఉన్నదని తెలిపారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలంటే స్కానింగ్ ఇక్కడ సదుపాయం లేకపోవడంతో, వేరే చోట స్కానింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. స్కానింగ్ పో ఆర్థిక సహాయం అందించిన మానవతా సంస్థకు డాక్టర్ చంద్రికతో పాటు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలను తెలియజేశారు. దాతలుగా ముందుకొచ్చిన రామాంజనేయులు, రంగా, మనోహర్ లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిన్నప్ప, డైరెక్టర్లు వేణుగోపాల్, మంజునాథ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం కేంద్రంలోని కొత్తకొట్టలా లో నివాసముండే వైఎస్ఆర్సిపి కార్యకర్త ఈశ్వర్ తమ్ముడు నాగార్జున కిడ్నీ సంబంధిత సమస్యతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు మృత దేహానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపిటిసి నీలూరి ఈశ్వర్ మృతుడి తల్లికి



కొంత ఆర్థిక సాయం అందించి మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని ప్రయోజనాలు అందేలా చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీలూరి ఈశ్వర్ మండల ప్రధాన కార్యదర్శి పసల నాగభూషణ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అగ్రహారం బాబు తిరుమల దేవరపల్లి రామకృష్ణ సచివాలయ కన్వీనర్ అమీర్ భాష తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## జగనన్నను మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

బుక్కపట్నం మేజర్ న్యూస్ :

బుక్కపట్నం మండలం, సిద్దరాంపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చడమే జగనన్న లక్ష్యమని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ధి వివరించారు ఎన్నికల మేనిఫెస్టోలో



నవరత్నాలు పేరుతో ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్ కి దక్కుతుందన్నారు భవిష్యత్తులో ఈ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగనన్న ని మరోసారి ఆశీర్వదించాలన్నారు అబద్ధపు హామీలతో టిడిపి నాయకులు మీ ముందుకు వస్తారని వారి నమ్మి మోసపోవద్దు అని ప్రజలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి ఎంపీటీసీలు సిద్దరాంపురం సర్పంచ్ మోటార్ వెంకట్రామయ్య తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లను తెరిపించడం సబబు కాదు

నల్లమాడ, మేజర్ న్యూస్ : అంగన్వాడీల న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టి న సమ్మెను ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా తీసుకొని అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తెరిపిం చడం సబబు కాదని ఓబుల్ దేవర చెరువు మండలం ప్రాజెక్టు సెక్టార్ యూనియన్ లీడర్లు రంగమ్మ, మేరీ, సుజాత, పద్మావతి, కమలమ్మ, అరుణమ్మ తదితరులు పేర్కొ



న్నారు. తమ న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాన్ని అయినా అడిగే హక్కు సమ్మె ద్వారా వివరించి వాటి ని పరిష్కరించి కొనేం దుకు యూనియన్లు ముందు ఉంటాయ న్నారు. పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తం గా కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వం ఒత్తిడి మేరకు అంగన్వాడి సెంటర్లకు తాళాలు పగలగొట్టి ఏఎన్ఎం వెలుగు అని మీటర్ల ద్వారా విధులు నిర్వహింపజేసి కేవలం పబ్బం గడుపుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం సిద్ధ శుద్ధితో తమ న్యాయమైన డిమాం డ్లను పరిష్కరిం చేందుకు చొరవ చూపాలని ప్రభుత్వా న్ని కోరారు.

## అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్క రించాలి

తనకల్లు, మేజర్ న్యూస్ : అంగన్వాడిల న్యాయ మైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు వివి రమణ, శివన్న పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి గుడి నుండి అంబేద్కర్ కూడలిలో మానవహారం ఏర్పడి అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయలు దేరిన అంగన్వాడీలు ఎంపీడీవో కార్యాల యం ముందు బైఠా యించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమమునకు తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలే అడుగుతు న్నారని వాటిని తీర్చక పోగా అంగన్వాడి కేంద్రాల తాళాలను పగలగొట్టి సచివాలయ సిబ్బందితో వాలం టీర్లతో అంగన్వాడి కేంద్రాలను నడుపు తామనడం ఎంత వరకు సమంజసం అని అంగన్వాడీలు ఉద్యో గస్తులుగా కనపడడం లేదా అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవ రకు జనసేన టిడిపి మద్దతు అంగన్వాడీ కార్యకర్తలకు ఆయా లకు ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు వివి రమణ, శివన్న, వేమన్న, టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, వార్డు మెంబర్ దామోదర్, ప్రసాద్ రెడ్డి, తోట సరోజమ్మ నాగేంద్ర ప్రసాద్, విజయ్ కుమార్, పీజీ మల్లికార్జున, అరటికాయలు రవి,



ఉత్తన్న నాయక్, చంద్రప్ప, జనసేన నాయకులు జడ్పిటిసి అభ్యర్థి లక్ష్మీ ప్రసన్న, బాలసముద్రం ఎంపీ టీసీ అమర కార్తికేయ, మండల కన్వీనర్ కేవీ కుమార్, యుగంధర్‌తో పాటు అంగన్వా డీలు పాల్గొన్నారు.

# అమరజీవి ప్రాణత్యాగం చిరస్మరణీయం : డిఆర్ఓ

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలిపి, ప్రత్యేకంగా తెలుగు రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చరిత్రలో చిరస్మరణీయులుగా నిలుస్తారని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పర్యటకశాఖ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారితో పాటు మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పొట్టి శ్రీరాములు లాంటి త్యాగధనుల చరిత్రను స్మరించుకుంటూ భవిష్యత్తుకు దిశానిర్దేశాలు ఎంచుకోవటానికి నేడు ఒక గొప్ప అవకాశం లభించిందని తెలిపారు. పొట్టిశ్రీరాములు త్యాగ ఫలితమే మన తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపిందని గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కారణ భూతుడయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా తెలుగు రాష్ట్రాలు మొత్తం అమరజీవి త్యాగ నిరతికి ఋణపడి ఉన్నాయన్నారు. రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందడుగు వేసేందుకు



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిఆర్ఓ కొండయ్య

మనమందరం కృషి చేయాలన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును మనం గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకున్నామని డిఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి ,డిసిహెచ్ఎస్ తెపేంద్ర నాయక్ , డ్వామా ఏపిడి శివశంకర్ , భూగర్భజల శాఖ వినోద్ కుమార్ లు పాల్గొన్నారు.

## సమ్మెను ప్రభుత్వం అణచివేయాలని చూస్తోంది..

**– డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుంది**

కదిరి టౌన్ ,మేజర్ న్యూస్ : పట్టణంలో అంగ న్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శుక్రవా రంతో నాలుగో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్ర మంలో భాగంగా పట్టణం లోని ఆర్ అండ్ బి బంగ్లా నుంచి అంగన్వాడీ కార్యక ర్తలు నల్లని వస్త్రాలు ధరించి ర్యాలీగా బయ లుదేరి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న శిబిరానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. అంగ న్వాడీ యూనియన్ కు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి ఎల్ నరసింహులుతో పా టు నాయకులు నిరస నలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా ఉపాధ్య క్షుడు మాట్లా డుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యల ను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోగా, అంగన్వాడీ లను సెంటర్లను బల వంతంగా తెరవడా నికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తాము పూర్తిగా వ్యతిరేకిస్తు న్నామన్నారు. కలెక్టర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి అంగ న్వాడి సెంటర్ ను తెరవడానికి మహిళా పోలీసుల్ని, వివో ఏ లను ఇతర సిబ్బందిని ఉపయోగించుకొని తెరవడానికి ఉత్తర్వులు ఇచ్చారని దీని ఇది పూర్తిగా



వ్యతిరేకిస్తు న్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అంగ న్వాడి కార్యకర్తల న్యాయమైన మెడలను పరిష్కరించిన వెంటనే సమ్మె విరమిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను ముంచివేయాలని చూస్తోందన్నారు. బలవంతంగా అంగన్వాడి సెంటర్లు తెరిచే కార్యక్ర మాన్ని వెనక తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియూ నాయకులు జి.ఎల్.నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్, ఫాజిల్, నారాయణ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, నాయకురాల్లు లక్ష్మీదేవి, శారద, సుజాత, సువర్ణ, రామలక్ష్మి, జనసేన పార్టీ నాయకులు భైరవ ప్రసాద్, చలపతి, లక్ష్మణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు అందజేత

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :

మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థు లకు ఐడి కార్డులను పాలెం సుధాకర్ పంపి ణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు తరగతి వైజ్ గా ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు గుర్తించే విధముగా విద్యార్థులకు తన వంతు సాయంగా గుర్తింపు కార్డులను ఏర్పాటు చేయడం పట్ల హెచ్ఎం శిరీష అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ ప్రైవేటు పాఠశా లలకు దీటుగా ఉండే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలకు కూడా నాడు నేడు వంటి పథకాల ద్వారా ప్రభు త్వ పాఠశాలలను రూపురేఖలు మారు స్తూ విద్యార్థిని విద్యార్థులకు యూ నిఫాం, షూస్, బెల్టు, టై ,ఇంగ్లీష్ మీడియం బోధన వంటివి పేద విద్యార్థిని విద్యార్థు లకు అందజేస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి అభినందిస్తూ.. అదే విధముగా ప్రవేట్ పాఠశాలలకు మాత్రమే ఐడి కార్డ్స్ ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలో చదివే విద్యార్థి విద్యా ర్థులకు కూడా ఉండా లని ఉద్దేశంతో హెచ్ ఎం శిరీష రెడ్డిని విద్యార్థిని విద్యార్థులు యొక్క పేర్లను తరగతులను తెలు సుకొని శుక్రవారం తన వంతు సహాయంగా విద్యార్థిని విద్యార్థుల కు హెచ్ఎం, ఉపాధ్యాయుల సమక్షంలో ఐడి కార్డులను అందజేయడం జరిగింది. విద్యార్థులు విద్యను అభ్యసించి మంచి ఉన్నత చదువు లను చదివి భవిష్య త్తులో ప్రయోజకులై పేద విద్యార్థులకు అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామానుజుల యా దవ్, రిజ్వాన్, మురళి, రమణ నాయక్, వెంకట్రాంరెడ్డి, తదితరు పాల్గొన్నారు.



## 17న రజకుల ఆత్మీయ జిల్లా స్థాయి సమావేశం జయప్రదం చేయండి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 17-12-2023 ఆది వారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఉదయం 10 గంటలకు



తెలుగుదేశం పార్టీ రజక సాధికార సమితి ఆధ్వర్యంలో రజకుల జిల్లా సమావేశం ఏర్పాటు చేయడమైనది. రజక కుల బాంధవులు తెలుగుదేశం పార్టీలోని వివిధ హోదాలలో పనిచేస్తున్నటువంటి రజక సోదర, సోదరీమణులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన రాష్ట్ర రజక సాధికారత సమితి డైరెక్టర్ సి.రామచంద్ర. ఈ ఈ సమావేశానికి జిల్లా ముఖ్య నాయకులు ,పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జి మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు.

## ఆర్టీసిలో ప్రయాణించండి లక్కి గిఫ్ట్ గెలుచుకోండి

మడకశిర మేజర్ న్యూస్ : ప్రైవేటు వాహనాల పోటీని తట్టుకొని ప్రయాణికులను ఆకట్టుకొని లక్కి గిఫ్ట్ సరికొత్త పథకం ద్వారా ఆర్టీసిలో ప్రయాణించేలా చేసుకొని డిపో నష్టాలను అధికమించేందుకు చర్యలు తీసుకున్నట్లు డిపో మేనేజర్ నంద్యాల రామసుబ్బయ్య తెలిపారు.ఇందులో భాగంగానే మడకశిర డిపో చెందిన మడకశిర – పెనుగొండ నడుమ రూట్ లో నడుపుతున్న మూడు ( పివిజి 5,జి ఆర్ టి 6,ఏఎంపి 4, ) పల్లె వెలుగు బస్సుల లో లక్కి గిఫ్ట్ స్కిమ్ అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు.ఈ లక్కీ గిఫ్ట్ పథకం 15వ తేదీ నుండి అమల్లోకి రానున్నదని తెలిపారు.15వ తేదీ నుండి పెనుగొండ –మడకశిర మార్గం లో ఈ 3ఆర్టీసీ బస్సుల్లోప్రయాణించే ప్రయాణికులు తమ గమ్యస్థానానికి చేరుకోగానే తమ కొనుగోలు చేసిన టికెట్ వెనుక భాగంలో ప్రయాణికుడి పేరు సెల్ నంబర్లను తప్పనిసరిగా రాసి బస్సులో వుంచిన లక్కీ గిఫ్ట్ స్కీమ్ బాక్స్ లో తప్పనిసరిగా దిగేటప్పుడు వేసి వెళ్ళాలని మేజర్ సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకమారు లక్కిడ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. గెలుపొందని విజేతలకు లక్కిగిఫ్ట్ ను అందజేయడం జరుగుతుందని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలి డిపో మేనేజర్ సూచించారు.

# సుబ్రహ్మణ్యస్వామి షష్టి ఉత్సవాలకు అంకురార్పణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలసిన ప్రసిద్ధ పురాతన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మొదటిరోజు షష్టి ఉత్సవాలకు అర్చకులు నాగరాజు శర్మ అంకురార్పణ చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆదేశాల మేరకు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ యం. సి కరిబసప్ప ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నాగరాజు శర్మ శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవమూర్తులకు విశేష పూజలు జరిపారు. తొలుత వేకువ జామునే సర్ప రూపంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలమూర్తికి సుప్రభాత సేవలో భాగంగా విశేష పూజలు జరిపారు. గురు ప్రార్థన అనంతరం గణపతి పూజ, పుణ్యాహ వాచనం, నాంది, పంచగవ్య ప్రాశనము, రుత్విక్ వరుణము, రక్షాబంధనం, కలశస్థాపన కావించారు. తదుపరి స్వామివారికి పంచ ఫలములతో విశేష అభిషేకము, గణపతి, నవగ్రహ హోమం, మహా మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఆశేషాబలి, అంకురార్పణం, ధ్వజారోహణము, కుంకుమార్చన, అష్టావధాన సేవ, స్వామివారికి మహా మంగళహారతి





తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈనెల 19 సప్తమి మంగళవారం వరకు షష్టి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. నేడు శనివారం, రేపు ఆదివారం ప్రతిరోజు సాయంత్రం సామూహిక కుంకుమార్చన జరుగునని, నిత్యం ఉదయాన్నే సామూహిక కాలసర్ప దోష శాంతి, రాహు, కేతు, కుజ గ్రహ దోషము కలవారికి శాంతి పూజ, కాత్యాయని ఆరాధన చేయనున్నట్లు, భక్తులు దేవస్థానం అర్చకులను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వి. పి దివాకర్ శర్మ, వి. పి శివ కుమార్ శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు కె. టి విజయలక్ష్మి, జి. కె సుబ్బలక్ష్మి, బి. వేమన్న, జి. శంకరయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు కె. కె ప్రసాద్ ( విశ్రాంత అధ్యాపకులు ) కె. రామారావు, సమస్త భక్తులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## స్నేహపూరిత కేంద్రాలుగా పోలింగ్ కేంద్రాలు ఉండేవిధంగా

# ప్రణాళికలు సిద్ధం చేయండి : కలెక్టర్

గోరంట్ల, మేజర్ న్యూస్ : స్నేహపూరిత కేంద్రాలుగా పోలింగ్ కేంద్రాలను ఉండేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు కోసం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్, పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖతో కలిసి మండలంలోని మాన్టిసరి ఇంగ్లీషు మీడియం స్కూల్, బాలుర పాఠశాల, కస్తూరిబా పాఠశాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క ఓటరు కూడా పోలింగ్ కేంద్రంకు వచ్చి ఓటు వేసే విధంగా పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దాలని, 2కిలోమీటర్లు కంటే మించి ఉండరాదని, కౌంటింగ్ కేంద్రాలను మంచి రూములో వుండే



విధంగా ఏర్పాటు చేయాలని మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులు, ఓటు వేసే సమయంలో ఇబ్బంది పడకుండా ఏర్పాట్లను చేయాలని స్నేహపూరిత వాతావరణంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకునే విధంగా ఓటు కేంద్రాలను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రంగనాయకులు అధికారులు పాల్గొన్నారు.

## కోనేరు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే...

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భృగు తీర్థ(కోనేరు) పనులను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పరిశీలించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భృగుతీర్థ పనులను త్వరలోనే పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కోనేరు సుందరీకరణ పనుల నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా పూర్తి స్థాయిలో పనులు చేయాలని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పనులు ముగించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరెడ్డి, శ్రీవారి ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల న్యాయ పరమైన

# డిమాండ్లను అమలు చేయాలి

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారి ప్రధాన డిమాండ్ల



అమలుకోసం వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. జనసేన తరపున రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మహిళలని చూడకుండా వారి న్యాయ బద్ధమైన డిమాండ్లను అమలు చేయకుండా ఆశా వర్కర్లను రోడ్డుమీదకి లాగారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆశావర్కర్లు ప్రజారోగ్యం కోసం కృషి చేశారని ప్రభుత్వం వారి న్యాయ బద్ధమైన డిమాండ్లైన కనీస పనికి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆశావర్కర్ల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మొదలగు ముఖ్యమైన 10రకాల డిమాండ్లను వైకాపా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జనసేన పార్టీ తరపున ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతదేహానికి

# ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**– ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ అన్బురాజన్**



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో మృతి చెందిన తాడిపత్రి హెడ్ కానిస్టేబుల్ ఎస్ సుంకన్న ( హెచ్ సీ 1279) మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇతను 1983 సంవత్సరంలో ఏపీఎస్పీ విభాగంలో కానిస్టేబుల్‌గా చేరారు. గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. ఇదే అనారోగ్యంతో ఈరోజు చనిపోయాడు. ఈయనకు భార్య నాగలక్ష్మి, కూతురు ఉన్నారు. తాడిపత్రి పట్టణంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , మృతుని బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో

# మూడు గ్రామాల ప్రజలకు తీరిన సమస్య

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఇన్నాళ్లూ ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మూడు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలి గాయి. దుర్గం గ్రామాన్ని నార్పల పోలీస్ స్టేషన్, బుక్కరా యసముద్రం మండలం లోని పసులూరు, పి కొత్తపల్లి గ్రామాలను బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ



మూడు గ్రామాలు దూరంగా ఉన్న ఇటుకలపల్లి పరిధిలో ఉండటం వల్ల ఎన్నో ఏళ్లుగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీవో జారీ చేయడంతో ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దీక్షకు మద్దతు తెలిపిన జనసేన పార్టీ నాయకులు

**-మహిళామూర్తుల కన్నీళ్లు ఆంధ్ర రాష్ట్రానికి మంచిది కాదు**
**-నియోజవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ, వాసగిరి మణికంఠ, మరియు పామిడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు యం ధనుంజయ ఆధ్వర్యంలో అంగన్వాడీ నిరసన దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్యా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని నిధి లేని పరిస్థితుల్లో అంగన్వాడిఊ కార్మికులు నిర్వహిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు కేవలం జగన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న సంపదను బట్టల్లోకి కార్యక్రమాలకే ఖర్చు చేసి కష్టపడే వారికి జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఏది ఏమైనా మహిళలు కన్నీరు పెడితే రాష్ట్రానికే దరిద్రమన్నారు కేవలం జగన్ రెడ్డి మాత్రం తన ఉన్న కేసులలో తప్పించుకోవడానికి ఢిల్లీ పెద్దలతో లోపాయి గారి ఒప్పందం తీసుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు రాబోయే రోజుల్లో జగన్ రెడ్డికి ఓటు అనే బుద్ధి చెబితే రాష్ట్రం బాగుపడడమే కాక మీ సమస్యలు కూడా వెంటనే పరిష్కారం అయ్యే దిశంగా అడుగులు వేయాలని జగన్ రెడ్డికి డిమాండ్ చేస్తున్న లేదంటే మీకోసం ఎక్కడికైనా ప్రాణాలను అంతవరకు మీ వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు పల్లపు లక్ష్మి, వరలక్ష్మి, జనసేన పార్టీ పామిడి మండల నాయకులు వేణుగోపాల్, ఖాజావలి, రాము, రోషన్ జమీర్, లాలు స్వామి, పెన్న ఓబులేసు, శ్రీనివాసులు, శేక్షావలి భాస్కర్ గౌడ్, మోహన్ మురళి, హబీబ్, ధను, మరియు జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బెలుగుప్పను కరువు మండలంగా ప్రకటించండి

**-రోడ్ల పైన కొత్త బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి**
**-వేదవతి నదిపై తాత్కాలిక రోడ్డు నిర్మించాలి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలాన్ని వెంటనే కరువు మండల ప్రకటించాలని టిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, జనసేన నాయకులు సుదీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డిఓ రాణి సుస్మితకు వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సకాలంలో వర్షాలు రాకపోవడం వల్ల పంటల చేతికి రాక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రైతులు సాగుచేసిన వేరుశనగ, ఆముదం, కంది, ఉలవ, మిర్చి పంటలకు సరైన వర్షాలు లేక దిగుబడి రాలేదని వారు అన్నారు. పెట్టుబడులు కూడా వెనుక రావడంలేదని కావున వెంటనే ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. మండలంలో కరువు విలయతాండవం చేయడం వల్ల రైతులు బతకడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో బెలుగుప్ప మండలం లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టం వాటిల్లిందని, దీంతో రైతులు పంటలు దెబ్బ తినడంతో రైతులు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెలుగుప్ప మండలంలో ఇలాంటి కరువు ఎప్పుడు చూడలేదన్నారు. కావున మండలంలో రైతులకు రావలసిన పంట నష్టపరిహారం ఇన్పుట్ సబ్సిడీ, వంటి నష్టపరిహారాలు ప్రభుత్వం వెంటనే ఇచ్చి ఆదుకోవాలన్నారు. మండలంలో కొంత మంది రైతులు అప్పులు చేసి ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని కావున మండల రైతులపై దయవుంచి మా మండలాన్ని కరువు మండలాల్లో జాబితాలో చేర్చాలన్నారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. బెలుగుప్ప నుండి కళ్యాణదుర్గం వెళ్లాలంటే కాలువ తవ్వి అలాగే వదిలేసారని దానిపై ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉందన్నారు కావున వెంటనే ఆ కాలువపై బ్రిడ్జి నీఏర్పాటు చేయాలని, అదేవిధంగా గుండ్లపల్లి దగ్గర ఉన్న వేదవతి నదిపై తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, యలగల వంక సురేష్, జనసేన నాయకుడు సుదీర్, టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మారమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట

**-కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి**



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండల పరిధిలోని యర్రగుంట గ్రామం నందు మారమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి బికె పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బికె పార్థసారథి మారమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకు లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు టిడిపి నాయకుల మద్దతు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్ల నిరవదిక సమ్మెలోభాగంగా శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా మండల అంగన్వాడీ టీచర్లు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, కన్వీనర్ ప్రసాద్ సంఘీభావం తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, ఈ ప్రభుత్వ మహిళలను గౌరవించడం లేదని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు నెలల్లో సీఎంగా వస్తాడని మీ సమస్యలు తీరుస్తాడని స్త్రీల పట్ల గౌరవం ఉన్న వ్యక్తి చంద్రబాబు అని మహిళల పట్ల గౌరవం ఉండటం తోనే దీపం పథకం ఇలాంటి పెట్టి మహిళలను గౌరవించాడని బాధ్యతగల వ్యక్తి చంద్రబాబు అని మహిళల పట్లబాధ్యత లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అంగన్వాడీలకు చాలీచాలని జీతాలు ఇస్తున్నారని, ఉద్యోగ భద్రత కూడా లేదని, అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనము 26 వేల రూపాయలు పెంచాలని, వీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యవతి, సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, రాధా, తిలోత్తమ, మారుతమ్మ, అలివేలమ్మ, ఈశ్వరమ్మ, కరిబసమ్మ, చంద్రకళ, 62సెంటర్ల టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరింది. శుక్రవారం మండలంలోని తపాలా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తపాలా కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అక్కడి నుంచి పాత బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రధాన రహదారి వెంబడి ప్రదర్శన చేపట్టారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడం సరైనది కాదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు అన్ని రకాల పెండింగ్ సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన విరమించేది లేదని చెప్పారు.

## ప్రభుత్వ వసతి గృహాల పట్ల నిర్లక్ష్యం తగదు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం తగదని, వెంటనే పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ వసతి గృహాల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం గత డిసెంబర్ నుంచి ఇంతవరకు విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు చెల్లించలేదని మండిపడ్డారు. వసతి గృహాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ మేరకు మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థులకు దుప్పట్లు మాత్రమే ఇచ్చారని, వారికి అవసరమైన కార్పెట్లు పంపిణీ చేయాలని కోరారు. మినరల్ వాటర్ ప్లాంట్ తో పాటు దోమతెరలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని కోరారు. వసతి గృహాల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని, లేదంటే జిల్లా కేంద్రంగా త్వరలో పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, మంజు, మండల అధ్యక్షులు హారున్ రషీద్, సమాఖ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల ఉసురు తగులుతుంది - టిడిపి



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవ స్వామి గుడి వద్ద గత నాలుగు రోజులుగా అంగనవాడి కార్యకర్తలు హెల్ప్ వర్కర్లు నిరవదిక దీక్షను నిర్వహించసాగారు. ఇందుకు శుక్రవారం మండల టిడిపి నాయకులు మద్దతు పలికి అనంతరం ఇందులో టిడిపి సీనియర్ నాయకుడు నంబర్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు ఆడపడుచు లాంటివారని వారి ఉసురు వైసీపీ ప్రభుత్వానికి తగులుతుందని వారన్నారు. వారి న్యాయమైన కోరికలు నెలకు 26 వేల రూపాయలు ఉద్యోగ భద్రత తో కల్పించాలని వారు తెలిపారు. అనంతరం అంగన్వాడి వర్కర్లు మాట్లాడుతూ ఈ పోరాటం ఇంతటితో ఆగదని మాకు న్యాయం జరిగేంత వరకు సాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, వడ్డెర్ల సంఘం రాష్ట్ర నాయకుడు బొట్టు శేఖర్, తాంద్ర విక్రమ్, దడియాల ఆదినారాయణ, ఏపీ ఫైబర్ నెట్ టెక్నీషియన్ అలవ కొండ మంగళ వడ్డే మధురాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మణ్, నీలకంఠారెడ్డి, చందు, శేఖర్ నాయుడు, పెయింటర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు కొనసాగిన అంగన్వాడి వర్కర్ల సమ్మె



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అంగన్ వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని పెనుకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం 4వ రోజు సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులు అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని సపరేట్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఎస్సై రాజేష్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ పై స్థాయి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాధర్, తిప్పన్న, నారాయణ, వెంకటరమణ, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు నాగరాజ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జయమ్మ, సావిత్రమ్మ, వరలక్ష్మి, అనిత, పార్వతమ్మ, మాబు నిషా తదితరులు పాల్గొన్నారు.

### రాకెట్ల ప్రాథమిక
# ఆరోగ్య కేంద్ర భవనం త్వరలో అందుబాటులోకి తెస్తాం

**-ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని త్వరలోనే అందుబాటులోకి తెచ్చి, అందులో వైద్య సేవలు అందే విధంగా సత్వర చర్యలు చేపడతామని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు అన్నారు. శుక్రవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవ లు అందేలా కృషి చేయాలని వైద్యులను, ఆరోగ్య సిబ్బందిని ఉరవకొండ ఎంపీపీ కోరారు. ఆసుపత్రి అభివృద్ధి కి అవసరమైన సలహాలు సూచనలు సమావేశంలో చర్చించారు. కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా గర్భిణీల్లో అవగాహన పెంచాలని, ఓపిని మరింత మెరుగు పరచాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. పురాతనమైన ఆసుపత్రి భవనం కావడంతో పిచ్చి మొక్కలతో పాములకు నిలయంగా మారిందని ఆరోగ్య సిబ్బంది కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. పాముల సంచారంతో వైద్య సేవలు అందించడం ఇబ్బందిగా మారిందని వారు భయాందోళనలను వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా కొత్త భవనాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని



ఎంపీపీ వెలిగొండ నరసింహులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమృత్ రాజ్, పెన్నహోబిలం ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ అశోక్ కుమార్, డాక్టర్ వెంకటేష్ నాయక్, సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్వర్ణలత వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**-మండల సమస్యలపై వినతిపత్రం అందించిన వైఎస్ఆర్సిపి నాయకులు**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. మండల కార్యక్రమంలో స్పందన నోడల్ ఆఫీసర్ కు వైఎస్ఆర్సిపి నాయకులు మండల సమస్యపై వినితి పత్రం అందించారు. అనంతరం సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ కరువుతో అల్లాడుతున్న బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, ఎర్ర నేలలు వేరుసెనగ ఆముదం కంది వేయడంతో వర్షపాతం లేక పూర్తిగా దెబ్బతిన్నదని అంతేగాక అరకొర తేమలో నల్ల రేగడి నెలలోవేసిన పప్పు సెనగ కూడా పంట దిగుబడి లేదన్నారు. మండలంలో జీడిపల్లి రిజర్వాయర్ ఉందని కావున మండల రైతులకు చెరువులకు, సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రామసాగరం నుండి జయపురం రోడ్డు మార్గంలో పెన్నా నది ఉండడంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆ బ్రిడ్జి నిర్మాణం అయితే రాయదుర్గం నుంచి అనంతపురంకి 25 కిలోమీటర్లు తగ్గుతుందని అలాగే ఉరవకొండ, సొల్లాపురం, బెలుగుప్ప నుండి కళ్యాణదుర్గానికి మీదుగా డబల్ రోడ్డు వేయాలని గుండ్లపల్లి, గోళ్ల (వయ) బెలుగుప్పకు డబుల్ రోడ్డు నిర్మించాలని



మండల కేంద్రంలో బస్సు షెల్టర్ లేదు కావున బస్సు షెల్టర్ నిర్మించాలని, ఇక్కడ వ్యవసాయ ఎక్కువగా నమ్ముకున్నా రైతుల పండించే పంటలను అమ్ముకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలని అంతే కదా అనంతపురం జిల్లా కరువు జిల్లా కాబట్టి జిల్లా వాసులకు 10ఎకరాల నుంచి 20ఎకరాలకు పెంచి సంక్షేమ పథకాలు రేషన్ కార్డు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి




**– సిఐటియు**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి సిఐటియు నాయకులు పేర్కొన్నారు. 4వ రోజు ఎమ్మార్వో కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడి వర్కర్లకు అంగన్వాడి స్కూల్ పిల్లలు, పేరెంట్స్ సమ్మె వద్దకు వచ్చి ప్లకార్డులు పట్టుకొని వారికి మద్దతు తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ మూడు యూనియన్లు కలిపి ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు యూనియన్ల రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడి యూనియన్లకు మద్దతుగా ఏఐటీయూసీ మండల అధ్యక్షులు తలారి సురేష్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, బండయ్య గౌడ్ తదితరులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల అధ్యక్షులు తలారి సురేష్ మాట్లాడుతూ ప్రధానంగా అంగన్వాడి వాళ్లకి కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటి ఇవ్వాలని రాజకీయ ఒత్తిడిని తగ్గించాలని, అధికారుల ఒత్తిడి తగ్గించాలని పెండింగ్లో ఉండేటువంటి ఇంటి అద్దె బిల్లులు వేయాలని, గ్యాస్ బిల్లులు ఇవ్వాలని, వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక మైనటువంటి డిమాండ్లతో నిరవదిక సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడి వాళ్లకు ఏఐటియూసి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భవిష్యత్తులో జరగబోయే ఏ కార్యక్రమానికైనా ఏఐటియుసి ముందుండి నడుస్తాదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు మహాలక్ష్మి, వైజయంత, దాదాబి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజు అంగన్వాడీల సమ్మె



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** 4వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా చిలమత్తూరు మండలంలో తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు సిఐటియు మరియు ఏఐటియుసి ఆధ్వర్యంలో నినదించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నుండి ప్రాజెక్ట్ అధ్యక్షరాలు శోభారాణి, ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి శైలజ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి, వినోద్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం రూ.26000లు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తదితర డిమాండ్లతో ఈ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు అధికారుల ఫోన్ల బెదిరింపులు తీవ్రంగా ఖండించారు. సచివాలయ సిబ్బంది అంగన్వాడి సెంటర్ల బీగం తాళాలు పగలగొట్టటం సరికాదంటూ ప్రభుత్వమే ఆ విధంగా ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గమన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా పోరాటాన్ని పలచన చేయాలని ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నదని అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకూ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సిఐటియు మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రామతులసి, జయమ్మ, మాలిన, ఆనందమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

### రూ.10వేలు ఆర్థిక
## సహాయం చేసిన ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం నక్కనదొడ్డి తాండ గ్రామంలో గడప గడప కార్యక్రమంలో భాగంగా ఒక నిరుపేద ఇంటి దగ్గర పోయిన ప్పుడు ఆమె పరిస్థితి చూసి రాములమ్మ ఆమె భర్త ఆరోగ్యం బాగా లేకపోతే చనిపోవడంతో ఆమెకి ఇద్దరు చిన్నపిల్లలు ఉండడం చూసి వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పదివేల రూపాయలు ఆమెకు సహాయం చేయడమైనది. ఆ గ్రామ గిరిజన ప్రజలందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కసాపురం ఎస్సై బాధ్యతల స్వీకరణ



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం పోలీస్ స్టేషన్ ఎస్సైగా దుగ్గిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై గోపాలుడు అనంతపురం త్రీ టౌన్ కి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కసాపురం ఎస్సై దుగ్గిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సారాయి, పేకాట, కర్ణాటక మద్యం, దొంగతనాలు ఇలాంటివి జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.

## బెలుగుప్ప ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శివ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శుక్రవారం బెలుగుప్ప ఎస్సైగా శివ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రామకృష్ణయ్య బదిలీపై అనంతపురంకు వెళ్లడం జరిగింది. బొమ్మనహాల్ పనిచేస్తున్న ఎస్ఐ శివ బెలుగుప్ప పోలీస్ స్టేషన్ కు రావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎస్సై శివ మాట్లాడుతూ ఏ గ్రామాలైన పేకాట, మట్కా, జూదం అలాంటిసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని అంతేగాక ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## నాలుగో రోజు తపాల ఉద్యోగుల సమ్మె



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు నాలుగు రోజు సమ్మె నిర్వహించారు. అనంతరం తపాలా సిబ్బంది బ్యానర్ పట్టుకొని ప్ల కార్డుతో ర్యాలీ నిర్వహించారు. న్యాయమైన డిమాండ్లను త్వరలోనే పరిష్కరించాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్ల నాయక్, జయరాములు, శివ నంద, గాయత్రీ, శారదమ్మ, శ్వేత, కార్తీక్, ఆనంద్, రఫీ ,మస్కాన్ వల్లి, వన్నూరు స్వామి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిపెట్టిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ఆదేశానుసారం ఆయనను గుర్తు చేసుకుంటూ గుంతకల్లు టీడీపీ కార్యాలయం నందు టీడీపీ శ్రేణులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మరియు అజంతా సర్కిల్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్. కృష్ణారెడ్డి మరియు కౌన్సిలర్ కృపాకర్, హనుమంతు, షేక్ ఫజులు, సిమెంట్ నారాయణ, నందిశ్వర్, రాంప్రసాద్ పులికొండ, రాయల్ వెంకటేష్, ఉపేంద్ర, చికెన్ జగన్, కృపాకర్, బండి లక్ష్మి దేవి, అంజలి, బొట్టు కులాయప్ప, నగేష్, లక్ష్మీనారాయణ షేక్ జిలాన్, కురుబ చంద్రశేఖర్, ఆటో కాజా, బండి లక్ష్మీదేవి, మహాదేవ్, లీలావతి, బండ నవాజ్, మల్లేష్ పాల్గొన్నారు.

## అంగన్ వాడీల సమ్మెకు టీడీపీ మద్దతు..



**శింగనమల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంగనవాడి వర్కర్ల చేస్తున్న నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ ,మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ ,మాజీ తెలుగు యువత అధ్యక్షుడు జడేజా , బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న, జిల్లా ఎస్సీ సెల్ సోషల్ మీడియా కన్వీనర్ మొండి పోగల ఎర్రి స్వామి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దాల్ వీర్ నారాయణ, సింగనమల తెలుగుదేశం సీనియర్ నాయకులు అక్బర్, విజయ్ పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్తప ల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో 29వరోజు శుక్రవారం మండల వ్యవసాయ కార్యా లయ ఓడిచెరువు రైతుభరోసా ఒకటవ కేంద్రం ఇంచార్జ్ లలిత కుమార్తె చిన్నారి సాయి సమృద్ధిక పుట్టినరోజు సంద ర్భంగా ఏఓ, కార్యాల యం సిబ్బందితో కలసి 393 మంది అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు అన్నదానం భిక్ష సౌకర్యం కల్పించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డు తెలిపారు. ముందు గా శ్రీ అయ్యప్ప స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి యేటా శాశ్వత అన్నదాతలు మాలధారణ భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించడం శుభపరి ణామమని, ఆలయం లో బిక్ష పెట్టేందుకు అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడుకు దాతలు ధన్యవాదములు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..



అగళి మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం స్థానిక నాయకుల తో కలిసి మండల కేంద్రమైన అగళి లో కార్యక్రమాన్ని నిర్వహించారు, ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందించబోయే పథకాల గురించి వారికి వివరించి బుక్ లెట్ లను వారికి అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి నిలిచి పోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు 1500 రూపాయలు అమ్మకు వందనం కింద సంవత్సరానికి 15 వేల రూపాయలు రైతులకు పెట్టుబడి నిధి కింద 20 వేల రూపాయలు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకి నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇలాంటివి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి,సత్యసాయి జిల్లాఎస్ సి సెల్ అధ్యక్షులు మంజునాథ్మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి జయన్న, విశ్రాంత ఉద్యోగి కల్లప్ప కోడిపల్లి సర్పంచ్ నరసింహమూర్తి సర్వేయర్ హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి విగ్రహానికి నివాళులర్పించిన సామకోటి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు,గారి వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సోమ కోటి ఆదినారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడుని మహాత్మా గాంధీ బోధించిన సత్యము,అహింస,హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా,మాజీ ఉపసర్పంచ్ బండి నారాయణస్వామి,బీసీ నాయకులు పుట్ల మోహన,రమేష్,బీసీ నాయకులు పవన్ కళ్యాణ్,పీట్ల రమణ,నారాయణస్వామి పెంజూరి సుధీర్ దితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్లోని పరిపాలనాధికారి కే శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ పర్యవేక్షణలోకి మున్సిపల్ ఉపాధ్యాయులను తీసుకువస్తూ జిఓ 84ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దీనివల్ల మున్సిపల్ సమస్యలు పరిష్కారమవుతాయని భావించామనీ,మున్సిపల్ ఉపాధ్యాయుల డిడిఓ పవర్స్తో బాటు కొన్ని సమస్యలు పరిష్కారమైనా, ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రధానంగా బదిలీలు, ప్రమోషన్లు తక్షణం నిర్వహించాలని, మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అన్ని పోస్టులు అప్గ్రేడ్ చేయాలని, మున్సిపల్ టీచర్లకు పిఎఫ్ సౌకర్యం వెంటనే కల్పించాలని, పాఠశాలల అన్నింటికీ బోధనేతర సిబ్బందిని నియమించాలని, భవనాల అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించాలని, అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ యుటియఫ్ గా డిమాండ్ చేస్తున్నాము. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లవలసిందిగా కోరుచున్నాము. ప్రభుత్వం తక్షణం స్పందించకపోతే డిసెంబర్ 30వ తేదీన రాష్ట్ర స్థాయి ధర్నాను పాఠశాల విద్యా కమీషనర్ కార్యాలయం ఎదుట చేపడతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవ అధ్యక్షులు రమణయ్య కోశాధికారి రాఘవేంద్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు సీనియర్ నాయకులు నాగేంద్ర రాప్తాడు మండల అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలంలో
## పంట కోత ప్రయోగాలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంగాల గ్రామంలో వరి పంట కోత ప్రయోగాలు సూపర్ వెజినరి అధికారి, మండల వ్యవసాయాధికారి కే స్వాతి, ఏ.యస్.ఓ ఇన్సూరెన్స్ అధికారి, వ్యవసాయ సిబ్బంది, రైతుల సమక్షంలో వరి పంట దిగుబడులు లెక్కించారు. గ్రామానికి చెందిన వి రామాంజ నేయ రెడ్డి పొలంలో సాగుచేసిన వరి పంటలో 5×5లో పంట కోత ప్రయోగము చేయగా 8 కేజీల 550 గ్రాములు, వి లక్ష్మి రెడ్డి వరి పొలములో 7 కేజీల 150 గ్రాములకు గాను ఎకరాకు 12 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని పూలగుట్టపల్లి గ్రామంలో మిరప మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేసి తరువాత పంట పొలాలను పరిశీలించి మిరప పంటలో నల్లి నివారణకు స్పైనో సాడ్ 45% - 0.5ఎంఎల్/ లీటరు, డయా ఫెన్యూరన్ం+బై ఫెత్రిన్ 1.25ఎంఎల/ లీటరు పిప్రోనిల్ం ఇమిడా క్లోప్రిడ్ 0.3గ్రాము/లీటరు స్ప్రే చేసుకొని పంటను రక్షించుకోవాలని తెలియచేశారు. అలాగే రబీ పంట నమోదు పంట వేసిన ప్రతి రైతు, రైతు భరోసా సిబ్బందిని కలిసి పంట నమోదు చేయించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హర్టి కల్చర్ ఆఫీసర్ మిత్రవింద, జెడ్పిటిసి కదిరప్ప, ఆర్ బి కే సిబ్బంది రాజ్యలక్ష్మి, బోలికొండ, రాజ పాల్గొన్నారు.



## పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతోనే ఆంధ్ర రాష్ట్ర అవతరణ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ఆంధ్రజాతి గుర్తింపు, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్ర సాధన అమ రజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే సాధ్యమైందని, స్వతం త్రానంతరం దేశంలోని సంస్థానాల విలీనం కోసం సర్దార్ వల్లభా య్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని, వారు చేసిన సేవలు వెలకట్ట లేనివని కొండగట్టుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయుడు సత్యానారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వారి చిత్ర పటాలను ఆవిష్కరించి పూలమా లలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర అనంతరం దేశంలో పాలన కొనసా గిస్తున్న రాజా సంస్థా నాల విలీనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని ఆయన కృషి కారణం గానే నేడు అఖండ భారత్ గా గుర్తింపు, సమైక్య దేశంగా మన దేశం గెలవడం జరిగిం దన్నారు. పొట్టి శ్రీరాములు ప్రత్యే క రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరుల య్యారని, వారి త్యాగ పలంగానే సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిం దని వారి ఆశయాల సాధన కోసం అందరూ ఐక్యంగా కృషి చేయా లని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొ న్నారు.



## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి
## విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**- పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి,రెడ్డి సంఘం నాయకులు**



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడపత్రి పట్టణం లోని బస్టాండ్ సర్కిల్ నంద్యాల రోడ్డు వద్ద స్వాతంత్ర సమర యోధులు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ భూమిపూజ కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. టెంకాయ కొట్టి భూమిపూజ ప్రారంభించారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. భూమి పూజలో పాల్గొన్న ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భూమి పూజకు ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయమంటే అణచివేతలా?



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : అంగన్వాడీ కార్యక ర్తలు ఇచ్చిన హామీలు అమలు చేయమని నిరసన వ్యక్తం చేస్తే అణచివేత చర్యలకు పూనుకోవడం మంచిది కాదని ఎస్టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కు ల సాధన, ఇచ్చిన హామీల కోసం పోరాడు తున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఎస్ టి యు సంఘం ప్రక్షాళన పూర్తి మద్దతు ప్రకటి స్తున్నామని తెలిపారు. వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత, పదవి విరమణ ప్రయోజ నాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు ఆ హామీలను నిలుపుకో కపోవడం అన్యాయమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆందో ళన చేస్తుంటే అణచి వేత చర్యలకు పూనుకోవడం అన్యా యమన్నారు.

## గిరిజనుల శంఖారావాన్ని విజయవంతం చేయండి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : గిరిజనుల శంఖారావం జనవరి 7న నిర్వహిస్తున్నామని ఆ సభకు జిల్లా నుంచి గిరిజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని గిరిజన ప్రజా సమైక్య నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సాయి ఆరామం లో సమావేశం జరిగింది. శంఖారావం గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమస్యలపై సంకటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి 7న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో జాతీయ రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సలహాదారు నారాయణస్వామి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, జిల్లా అధ్యక్షుడు సాకే ఆనంద్, మహిళ అధ్యక్షురాలు శోభా భాయి పాల్గొన్నారు.



## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

### – నివాళులర్పించిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



తాడిపత్రి మేజర్ న్యూస్: పొట్టి శ్రీరాములు71వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ నందు ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.ఇందులో భాగంగా కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం, ఆత్మబలిదానం చేసిన తెలుగు జాతిపిత అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు 1952 అక్టోబర్ 19 అమరణ నిరాహార దీక్ష ప్రారంభించినాయన డిసెంబర్ 15న మరణించారు. ప్రాణ త్యాగం, ఆత్మబలిదానం చేసిఅమరజీవిగా తెలుగువారి గుండెల్లో గొప్ప మహనీయుడుగా నిలిచారన్నారు. మహాత్మా గాంధీ ప్రేరణ తో అహింస, హరిజనోధారణ అనే ఆశయాల సిద్ధాంతంతో కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు నగరంలోని మూడవ రోడ్ లో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న యు. తన్మయ కార్తీక్ ఎంపికయ్యాడు. విద్యార్థి తన్మయ కార్తిక్ కు శుక్రవారం జూనియర్ కాలేజీలో డిఈవో నాగరాజు కప్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి విజ్ఞాన్ పాఠశాల యజమానులు ఎంపీ శ్రీనివాసులు, సీ .కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ జి లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థిని విద్యార్థులు తన్మయ కార్తిక్ కు, కోచ్ శివ కు అభినందనలు తెలిపారు. తమ కుమారుడిని చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తున్న సాయి విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం కు తన్మయ కార్తీక్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరజీవికి ఘన నివాళి అర్పించిన ఆప్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు



తాడిపత్రి మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమ్ ఆద్మీ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు ఆధ్వర్యం లో పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆఫీసు నుండి పార్టీ నాయకులు మరియు వాలేంటీర్లు తో కలిసి ఆయన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీగా తరలివెళ్లారు.ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు మూలపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. అమరజీవిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన వ్యక్తి అన్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలన్న పట్టుదలతో నిరాహార దీక్షలో కూర్చొని తన ప్రాణం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన దీక్ష ఫలితంగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఫిల్టర్ బీడీ భాష, అమర్నాథ్ రెడ్డి, వరలక్ష్మీ, మావుళ్ళమ్మ, దస్తగిరమ్మా, వేణుగోపాల్, యశోద, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం చేయాలి

### – ఎస్పీకి విన్నవించిన దళిత సంఘాల నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో ఇటీవల జరిగిన సంఘటనలు నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ బాధితులు కేసులు నమోదు విషయంలో అట్రాసిటీ కేసులు నమోదు చేయకుండా ఓన్లీ ఐపీసీ సెక్షన్లో మాత్రమే వేసి నమోదు చేస్తున్నారని, ఎస్సీ ఎస్టీ బాధితులకు తీవ్రమైన అన్యాయము జరుగుతుందని ఎస్పీ దృష్టికి జిల్లా దళిత సంఘం నాయకులు శుక్రవారం తీసుకెళ్లారు. ఈ విషయంపై ఎస్పి స్పందిస్తూ న్యాయ సలహాలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా ముందుకు వెళ్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెపి నారాయణస్వామి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. నేరమెట్ల ఎల్లన్న ఎస్సీ ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు. సాకే హరి ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు. సాకే బాల పెద్దన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్. ఉమామహేశ్వరి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్. కేపీ రాజు ఆర్.టి.ఐ సోషల్ యాక్టివిటీ. రామాంజనేయులు. నగేష్ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని విశ్వ గురువుగా చూడాలన్నదే మోడీ ధ్యేయం

తాడిపత్రి మేజర్ న్యూస్: భారతదేశాన్ని విశ్వ గురువుగా చూడాలన్నదే మోడీ ధ్యేయం అని తాడిపత్రి బిజెపి మండల ప్రసిడెంట్ పి. రాంబాబు అన్నారు.వికసి త్- భారత్ సంకల్పయాత్ర భాగంగా నరేంద్ర మోడీ గ్యారెంటీ వాహనంతాడపత్రి రూరల్ మండల పరిధిలోని సజ్జలదిన్నె మరియు వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం పర్యటిచింది .ఈ వాహనం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో అట్టడుగు వర్గాలకు చెందినవారు మహిళలు, యువత, రైతులు, మరియు అన్నివర్గాల పేదలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోరావడం జరిగిందిఅన్నారు. కేంద్రంలో ప్రవేశపెట్టిన టువంటి పథకాలను ప్రజలందరికీ తెలియజేస్తూ వారి సూచనలను పాటిస్తూ గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా గ్రామాలే నగరాలకు పట్టుకొమ్మలుగా గ్రామాలు అభివృద్ధి చెందాలని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాల వారికి అంత్యోదయ ప్రేరణతో గ్రామాలలో మాత్రమే పర్యటిస్తూఅన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని విశ్వ గురువుగా చూడాలన్నదే మోడీ ధ్యేయం అని అన్నారు. ఈ వాహనం మన దేశంలో దాదాపు రెండు లక్షల 70 వేల గ్రామాలలో పర్యటన చేస్తుందని తెలియజేశారు .ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సింగరి లక్ష్మీనారాయణ, రంగనాథ రెడ్డి, ఎంపీడీవో, మరియు మండల ప్రెసిడెంట్ రాంబాబు, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్నాథ్ బాబు ఓ బి సి మోర్చా సంజీవ,రాధాకృష్ణ సజ్జలదిన్నె సర్పంచ్ , వెంకట్ రెడ్డి పల్లి సర్పంచ్ వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు మహిళలు హాజరై కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## గ్రూప్ వన్ 1,2 అభ్యర్థులకు వయోపరిమితిని 42 నుండి 44కు పెంచాలి

### – ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు డి .సంతోష్ కుమార్, ఈ. కుళ్ళాయిస్వామి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏపీపీఎస్సీ ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్లో అభ్యర్థుల వయోపరిమితి 42 నుంచి 45 సంవత్సరాలకు పెంచాలని ఏఐవైఎఫ్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు డి .సంతోష్ కుమార్, ఈ కుళాయి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రూప్-2 ఉద్యోగాలకు ఇదే మొదటి నోటిఫికేషన్ కావడంతో నిరుద్యోగుల ఇబ్బందులు గమనించి వయోపరితిని 45 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో గరిష్ఠ పరిమితి 44 సంవత్సరాలుగా ఉందని గుర్తుచేశారు. నాలుగేళ్ల నుంచి నోటిఫికేషన్స్ కోసం అభ్యర్థులు నిరీక్షించారని, ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు పోస్టుల భర్తీకి 5 సంవత్సరాల గా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల ముందు హడావిడిగా విడుదల చేసి నిరుద్యోగ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే డీఎస్సీ ఎందుకు విడదల చేయలేదన్నారు. పైగా యూనివర్శిటీ ప్రొఫిసర్ పోస్టులకు నోటికేషన్ ఇచ్చిన రోస్టర్ పాటించకుండా రాజకియం చేయాలని చూస్తున్నారు రాష్ట్రము లో గ్రూప్ -1 ప్రిలిమ్స్ మర్చి 17న ,గ్రూప్ -2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25 న జారుతాయని ఏపీపీఎస్సీ




ప్రకటించింది. ఆ తరువాత మెయిన్స్ కు 3 నుంచి 6 నెలల సమయం ఇచ్చారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ప్రిలిమ్స్ మాత్రమ్ జరుగుతాయి.ప్రిలిమ్స్ ఫలితాలు ఎన్నికలు తరువాతే వచ్చే అవకాశం ఉంది. నోటిఫికేషన్ విడుదల చేసి కనీసం విద్యార్థులకు సరైన సమయం ఇవ్వకుండా తొందరగా పరీక్షలు ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. ప్రస్తుతం వైసీపీ అధికారంలో పరీక్షలు నిర్వహించి రేపు మరి ప్రభుత్వం మారితే విద్యార్థుల పరిస్థితి ఏమని తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్షా తేదీని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశి ,నగర ఆఫీస్ బేరర్లు శ్రీనివాస్, దేవ ,శ్రీకాంత్, లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ యూనియన్ సభ్యులకు

## తెదేపా నాయకుల మద్దతు..

చెన్నె కొత్తపల్లి (మేజర్ న్యూస్) మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు సమ్మె కార్యక్రమానికి మండల తెదేపా నాయకులు మద్దతు తెలిపారు. మండల కేంద్రం ఐసిడిఎస్ ఆఫీస్ నందు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా మండల కేంద్రంలో గల ఆఫీస్ ఎదుట అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు చేస్తున్నటువంటి సమ్మె లో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి మాట్లాడుతూ సమ్మె డిమాండ్లను అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, గ్రాట్యూటీ అమలు చేయాలని, ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి నిరవధికంగా జరిగిన సమ్మెకు మద్దతుగా అన్ని పార్టీలు అలాగే గర్భవతులు బాలింతలు సున్న నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడి వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు అనేక సేవలందిస్తున్న తరుణం లో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించక పోవడం చాలా బాధాకరమైన విషయమని, అలాగే నిరంతరం నిత్యవసర సరుకులు ధరలు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఆర్టీసీ రైల్వే ధరలు పెరుగుతూ ఉన్నాయేగాని వారికి వేతనాలు మాత్రం పెరగలేదని అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం చాలా కష్టంగా ఉందని, అంతేకాకుండా అంగన్వాడి సెంటర్లు నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నీ నెరవేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## బోయలకు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావం నుంచి హిందూ పురం పార్లమెంటు పరిధిలో వాల్మీకి బోయ లు పార్టీకి వెన్నెముకగా ఉన్నారని పార్టీ అభివృ ద్ధికి కృషి చేస్తు న్నారని, రానున్న ఎన్నికల్లో హిందూపురం పార్ల మెంటు పరిధిలో ఎంపీ స్థానం, ఓ ఎమ్మెల్యే స్థానం కేటాయించాల ని వాల్మీకి బోయ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో నాయకులు మాట్లాడుతూ హిందూ పురం పార్లమెంటు పరిధిలో వాల్మీకి బోయ లు 2.30 లక్షల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో వాల్మీకి బోయలను ఓటు బ్యాంకుగా చూస్తు న్నారే తప్ప ఇలాంటి రాజకీయ ప్రాధాన్యత కల్పించలే దన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పరిధిలో వాల్మీకి బోయలకు మూడు సార్లు ఎమ్మె , నాలుగు సార్లు ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించి నట్లు తెలిపారు. పార్ల మెంటు పరిధిలో వాల్మీకి బోయలకు తెలుగుదేశం పార్టీ , ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని వాపోయారు. సత్య సాయి జిల్లాలోని వాల్మీకి బోయిలను వైఎస్ఆర్సిపి రాజకీయ ప్రాధాన్యత ఇస్తూ తెలుగుదేశం పార్టీలో ఉన్న వాల్మీకి బోయ లకు వేస్తోందని, పార్టీ అధిష్టానం గుర్తించి వాల్మీకి బోయలు ఎంపీ ఎమ్మెల్యే స్థానాన్ని ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నాగరాజు, సుధాకర్, చలపతి బొట్టు, చంద్ర, సుధాకర్, గోపాల్, వేణుగోపాల్, నరేష్, జయచంద్ర, మధు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టడం దుర్మార్గం

**– టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అంగ న్వాడీ కార్యకర్తల డిమాండ్ సాధనకై సమ్మె చేస్తున్న అక్కాచెల్లెళ్ళు వేతనం పెంచండి అని పోరాడుతుంటే ,వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టడాన్ని తీవ్రంగా ఆగ్రహించిన టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు. శు క్రవారం స్థానిక 10వ డివిజన్ పరిధిలోని 9వ సెంటర్ ను కార్పొరేటర్ లక్ష్మీదేవి దగ్గరుండి మరీ పగులగొట్టడం వైసీపీ ప్రభుత్వ దురాగతా నికి నిదర్శనం అన్నారు. సమస్యలను పరష్కరించకుండా సమ్మె విచ్ఛిన్నం చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. తాళాలు పగులగొట్టడంతో అంగన్వాడీ కార్యకర్తల గుండెలు తల్లడిల్లాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి చర్యలతో వైసీపీ ప్రభుత్వం తన గోతిని తానే తీసుకుందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు.

## పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే యాక్టింగ్..
# సీఎం జగన్ నిజ జీవితంలో యాక్టింగ్..

**– జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాంరెడ్డి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వృత్తి పరంగా సినిమాల్లో యాక్టింగ్ చేస్తున్నారని... సీఎం జగన్ మాత్రం నిజజీవితంలోనూ యాక్టింగ్ చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ యాక్టింగ్ చేసి సంపాదించిన సంపదను దేశ విపత్తుల సమయంలో ఇచ్చి ఆదుకున్న మహోన్నతమైన వ్యక్తి, వైసిపి ప్రభుత్వం ఆదుకోలేని ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు యాక్టింగ్ చేసి సంపాదించిన సంపదను పంచి ఆదుకుంటున్న గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. సీఎంజగన్మోహన్ రెడ్డి నిజజీవితంలో యాక్టింగ్ చేస్తున్నది నిజము కాదా? మీ "యాక్టింగ్ ఎలా ఉంటుందంటే" కోడి కత్తి డ్రామా కేసులో , కీర్తిశేషులు వివేకానంద రెడ్డి ఘోరమైన హత్య కేసులో మీరు మీ కుటుంబ సభ్యులు చేస్తున్న యాక్టింగ్ కు ఆస్కార్ అవార్డు ఇచ్చినా సరిపోదన్నారు. 2024 ఎన్నికల్లో... వైసిపి పార్టీకి ఆంధ్ర రాష్ట్రంలో పోటీ చేసే 175 నియోజకవర్గాల్లో బర్రెలక్క కంటే ఓట్లు ఎక్కువ రావని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు ఇది నిజం కాదా? వైసిపి పార్టీని రక్షించుకోలేక అయోమయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతు న్నారని , వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపడం ఖాయమని హెచ్చరించారు.



## అపెక్స్ మల్టీ స్పెషాలిటీ నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవం

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్ నందు అపెక్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శుక్రవారం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్య చికిత్సలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అన్నారు. రుమటాలజీ అండ్ ఆర్తోపెడిక్ మోకాళ్ళకు నొప్పి ఉన్నప్పటికీ మోకాళ్ళకు ఇంజక్షన్ మరియు పిఆర్పి ద్వారా శాశ్వత పరిష్కారం ఇవ్వబడును అన్నారు. పేషెంట్స్ కి ఆపరేషన్ లేకుండా చిన్న ఇంజక్షన్ ద్వారా మోకాల నొప్పులు తగ్గించబడును అని తెలిపారు డెంటల్ హాస్పిటల్స్ సదుపాయం కూడా కలదని తెలిపారు. మా హాస్పిటల్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు.

